వాయిస్ ఆఫ్ ప్రజలు
TGTEL/25/A2649
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, ఫిబ్రవరి 8, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తొలిసారిగా ఐవీఎఫ్ ద్వారా గిర్ దూడ జననం



గుజరాత్ పశుసంవర్ధక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) పద్ధతి ద్వారా ఒక స్వచ్ఛమైన గిర్ జాతి దూడ జన్మించింది. అమ్రేలి జిల్లాలోని వరుడిలో ఉన్న గుజరాత్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ బోర్డ్‌కు చెందిన పిండ మార్పిడి ప్రయోగశాలలో ఈ విజయం సాధ్యమైంది. మేలుజాతి పశుసంపదను పెంచి, పాల ఉత్పత్తిని అధికం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా, అత్యుత్తమ జన్యు లక్షణాలున్న గిర్ జాతి ఆవు నుంచి సేకరించిన అండాలతో ప్రయోగశాలలో పిండాన్ని సృష్టించారు. అనంతరం ఆ పిండాన్ని కాంక్రేజ్ జాతికి చెందిన ఒక అద్దె గర్భం (సరోగసీ) దాల్చిన ఆవులోకి ప్రవేశపెట్టారు. తాజాగా ఆ ఆవు ఒక ఆరోగ్యవంతమైన గిర్ దూడకు జన్మనిచ్చింది.

# కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు
# త్వరలోనే భూసేకరణ



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

### వైఎస్సార్ ప్రాజెక్టులు మంజూరు చేస్తే.. కేసీఆర్ రద్దు చేసిండు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారిపోయిండు

### పరిగి ప్రజాపాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

వికారాబాద్: దివంగత సీఎం వైఎస్సార్ డిజైన్ చేసి, శిలాఫలకం వేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నీరందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్నానని చెప్పిన సబితమ్మ కేసీఆర్‌తో ప్రాణహిత చేవెళ్లను ఎందుకు పూర్తి చేయించలేదని ప్రశ్నించారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణ్‌పూర్ శివారులో శనివారం నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. జిల్లాకు 300 టీఎంసీల నీరు ఇవ్వటానికి చేతకాలేదా..? ప్రాజెక్టు డిజైన్ మార్చి ఉమ్మడి జిల్లా పొలాలను ఎండబెడుతుంటే సబితమ్మ ఏం చేశారని ఎద్దేవా చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించనున్న కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి త్వరలోనే భూసేకరణ చేపడతామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓ పక్క బీజేపీ, బీఆర్ఎస్‌లపై ఘాటైన విమర్శలు చేస్తూనే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై వరాల జల్లు కురిపించారు. ఉమ్మడి జిల్లాకు నీరందించేందుకు దివంగత నేత వైఎస్సార్ ప్రాజెక్టులు మంజూరు చేస్తే.. కేసీఆర్ రద్దు చేశాడని విమర్శించారు. గోదావరి జలాలను తెచ్చి చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. అనంతగిరిలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసేందుకు ఓ సంస్థతో ఇప్పటికే ఎంఓయూ కుదుర్చుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. వికారాబాద్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా మీదుగా ట్రిపుల్‌ఆర్ నిర్మించటంతోపాటు ఓఆర్ఆర్ టు జిల్లా వరకు రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

**వారివి చీకటి ఒప్పందాలు**

'బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు ఎవరికి తెలియనివి? బీజేపీ వాళ్ల బీ ఫారంలు బీఆర్ఎస్ ఆఫీసులో ఇస్తున్నారు. ఇది తాండూరులో రుజువైంది'అని

(మిగతా 2వ పేజీలో)



## బీజేపీతో కలిసి బీఆర్ఎస్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుండు

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

### హామీల సంగతి పక్కన పెట్టి తిట్లదండకం అందుకుండు

### కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో ప్రచారం

కామారెడ్డి/సిరిసిల్ల: 'రేవంత్ బీజేపీ మనిషే.. బడేభాయ్ తమ్ముడే.. ఏనాడూ కాంగ్రెస్ మనిషి కాలేడు.. ఏనాటికైనా కాంగ్రెస్ పుట్టి ముంచెటోడే.. బీజేపీతో కలిసి బీఆర్ఎస్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుండు. ఇచ్చిన హామీలను పక్కన పెట్టి కేసీఆర్‌ను తిట్టుడే పనిగా పెట్టుకుండు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డితోపాటు, సిరిసిల్లలో శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించిన అనంతరం కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను తిట్టడానికే సమయం వెచ్చిస్తున్నాడని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఫ్రీ బస్సు ఒక్కటి ఇచ్చి సీటు, గౌరవం లేకుండా చేసి మగవాళ్ల నుంచి డబుల్ చార్జీలు వసూలు చేస్తుండని విమర్శించారు.

**స్టూవర్టుపురం దొంగలు**

కాంగ్రెసోళ్లు ఆడపిల్ల పెళ్లికి తులం బంగారం ఇస్తామని

(మిగతా 2వ పేజీలో)



## మనకు భారీ ప్రయోజనం

### 44 బిలియన్ డాలర్ల ఎగుమతులపై సున్నా సుంకాలు

### కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడి

అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం వల్ల మన దేశానికి భారీగా ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టంచేశారు. మన దేశం నుంచి 44 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుల ఎగుమతులపై ఎలాంటి సుంకాలు ఉండవని తెలిపారు. సున్నా టారిఫ్‌లు అమలవుతాయని అన్నారు. శనివారం ఒప్పందం ఖరారైన తర్వాత పీయూష్ గోయల్ స్పందించారు. లేబర్ ఇంటెన్సివ్ రంగాలకు సంబంధించిన వస్త్రాలు, తోలు, పాదరక్షలు, హస్త కళాకృతుల ఎగుమతులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడించారు. 2030 నాటికి అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పారదర్శకమైన, సమతూకంతో కూడిన ఒప్పందానికి వచ్చామని స్పష్టంచేశారు. మన జనరిక్ ఫార్మాస్యూటికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, ఆటో విడిభాగాలకు సైతం జీరో టారిఫ్ వర్తిస్తుందన్నారు. 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ మనకు అందుబాటులోకి వస్తుందని వివరించారు. యువత, మహిళలు, నిపుణులకు అద్భుతమైన అవకాశాలు రాబోతున్నాయని స్పష్టంచేశారు. మనదేశంలో కొత్తగా లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. మన రైతులు, మత్స్యకారుల ఉత్పత్తులకు మంచి ధరలు లభిస్తాయన్నారు. వస్త్రాలు, వజ్రాలు, రత్నాలు, యంత్ర విడిభాగాలు, బొమ్మలు, తోలు, పాదరక్షలు, హోమ్ డెకార్, స్మార్ట్ ఫోన్ల పరిశ్రమల వృద్ధికి చక్కటి అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై మనం సుంకాలు రద్దు చేయడం గానీ, తగ్గించడం గానీ చేయడం లేదని తేల్చిచెప్పారు. మన రైతాంగం ప్రయోజనాలు కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని పీయూష్ గోయల్ వివరించారు. మొత్తానికి మధ్యంతర ఒప్పందం వల్ల 'మేక్ ఇన్ ఇండియా'కు మరింత ఊపు వస్తుందన్నారు.

# రేవంత్‌ది ద్రోహ చరిత్ర

### ::: జిన్నారం ఎన్నికల ప్రచారంలో హరీశ్



గజ్వేల్: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ది ఉద్యమ చరిత్ర అయితే, ముఖ్యమంత్రి రేవంత్‌ది ద్రోహ చరిత్రని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జిన్నారంలో శనివారం జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ అని మండిపడ్డారు. రాష్ట్రానికి సీఎంగా ఉంటూ.. ఆంధ్రప్రదేశ్‌కు మన నీళ్లు తాకట్టు పెడుతున్న ద్రోహి అని విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కట్టి రాష్ట్రాన్ని మోసం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని హరీశ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ కోఆర్డినేటర్

(మిగతా 2వ పేజీలో)



## ఉప్పల్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్.. రూ.85 కోట్ల పార్కు స్థలాలు స్వాధీనం

బాబానగర్, నాచారంలలో మొత్తం 7వేల గజాల భూమికి రక్షణ

ప్రజావాణిలో స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు

కబ్జాకు గురైన స్థలాల చుట్టూ ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు

అక్రమ లేఅవుట్‌ను గుర్తించి చర్యలు తీసుకున్న యంత్రాంగం

# ఎఫ్ఎస్ఎల్‌లో భారీ అగ్ని ప్రమాదం

### పూర్తిగా కాలిపోయిన పలు కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లు

### ఐదు ఫైరింజన్లు, ఒక రోబోతో మంటలు అదుపులోకి..

### ప్రమాదంలో ఆఫీస్ బాయ్‌కి అస్వస్థత.. ప్రభుత్వాస్పత్రికి తరలింపు

### సురక్షితంగా బయటపడ్డ మరో ముగ్గురు ఉద్యోగులు

### షార్ట్‌సర్క్యూట్‌తోనే మంటలు: డీసీపీ శిల్పవల్లి

### భవనంలో అత్యంత కీలకమైన మొదటి అంతస్తులో ప్రమాదంపై భిన్నాభిప్రాయాలు

### ఓటుకు నోటు కేసులో ఆధారాలు మాయం చేసేందుకే..: కేటీఆర్

### ప్రమాదంపై అనుమానాలు వ్యక్తంచేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




హైదరాబాద్ : రాష్ట్ర రాజధానిలోని తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (టీజీ ఎఫ్ఎస్ఎల్)లో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవించింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ఘటనలో పలు కీలక కేసుల ఫైళ్లు, కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లు అగ్నికి ఆహుతయ్యాయి. ఎఫ్ఎస్ఎల్ భవనం మొదటి అంతస్తులో జరిగిన ఈ ప్రమాదంలో దాదాపు 50 కంప్యూటర్లు, తీవ్రమైన నేరాల్లో పోలీసులు సేకరించిన సాంకేతిక ఆధారాలు, సీజ్ చేసిన హార్డ్‌డిస్కులు, కేసు రికార్డులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసుతోపాటు ఇటీవల దర్యాప్తు కొనసాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు సైతం కాలి బూడిదైనట్టు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు చర్లపల్లి రైల్వే ట్రాక్‌పై ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయశాంతిరెడ్డి కేసులో ఆమె వినియోగించిన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పరీక్షల కోసం ఉన్నట్లు తెలిసింది. ఇలాంటివే ఇటీవలి కాలంలో వివిధ కేసుల్లో సేకరించిన ఫింగర్ ప్రింట్స్, బ్లడ్‌శాంపిల్స్, హార్డ్‌డిస్కులు, సెల్‌ఫోన్లు, ఆడియో, వీడియో రికార్డులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ భద్రంగా ఉందా..? లేదా అగ్ని ప్రమాదంలో కాలిపోయిందా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. రెండు అంతస్తులున్న ఈ భవనం మొదటి అంతస్తులోనే ఆధారాలను భద్రపర్చేగదితోపాటు, పలు కేసుల్లో ఆధారాల విశ్లేషణ తర్వాత నివేదికలను భద్రపరుస్తారు. రెండో అంతస్తులో ఫోరెన్సిక్ పరికరాలు, కెమికల్ ల్యాబ్ మెటీరియల్ ఉంటుంది. ఈ ల్యాబ్‌లోకి మంటలు వ్యాపించలేదు. అలాగే కింది అంతస్తులోకి మంటలు పోలేదు. ప్రమాదంలో కేవలం ఒకటో అంతస్తు పూర్తిగా దగ్ధమవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఉదయం 10.20 గంటలకు...**

అగ్ని ప్రమాదం శనివారం నాంపల్లి శాంతిభద్రతల

(మిగతా 2వ పేజీలో)



## కేసీఆర్‌ను కాపాడుతున్నారన్న రేవంత్ రెడ్డి... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

ముఖ్యమంత్రికి చేతకాక తమపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం

కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్న

మోదీని అడ్డుకోవడం కోసం సోనియా, కేసీఆర్ కుటుంబం కలిసిందన్న కిషన్ రెడ్డి

వాయిస్ టుడే
జనగళం - మనవేదం
ఆదివారం, ఫిబ్రవరి 8, 2026

# కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు త్వరలోనే భూసేకరణ

సీఎం రేవంత్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..కల్వకుంట్ల కిషన్‌రావు అని రాసుకుంటే బాగుంటుందని చెప్పారు. కేసీఆర్ అన్ని వర్గాలను వంచించారని, ఆయన ఎస్సీలను సీఎం చేస్తానని వంచిస్తే, మేము ప్రసాద్‌కుమార్‌ను స్పీకర్ చేశాం.. ఆ సామాజిక వర్గాలకు మంత్రి పదవులిచ్చామని సీఎం స్పష్టం చేశారు.

### చెరిగిపోని నీచ చరిత్ర కేసీఆర్‌ది..

కేసీఆర్ చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు, కేటీఆర్ తనను విమర్శిస్తున్నారని సీఎం రేవంత్ తెలిపారు. 'కేసీఆర్‌ది దొంగనోట్లు, పాస్‌పోర్టు బ్రోకర్ల చరిత్ర .. ఆ చరిత్ర నేను చెరిపేస్తే పోయేదా? కేసీఆర్‌పై దొంగనోట్ల కేసు నమోదైందని మీ పక్కన ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమారే చెప్పిండు. తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం పాపాల భైరవుడి చరిత్ర చెరిపినా చెరిగిపోదు.. ఆ చరిత్ర చెరిగిపోకుండా చూసే బాధ్యత నాది. కావాలంటే ఆ చరిత్రను మావాళ్లకి చెప్పి గోడలపై రాయించి భద్రపరుస్తా'అని సీఎం ఎద్దేవా చేశారు.

### రంజిత్‌రెడ్డిని మున్సిపల్ మంత్రిని చేస్తా..

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో రంజిత్‌రెడ్డిని గెలిపించి ఉంటే ఢిల్లీలో మన బలం పెరిగి ఉండేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అయినా, రంజిత్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రభుత్వం నుంచి మీకు అండగా నిలబడతారని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో ఆయనకు ప్రత్యేక స్థానం ఇస్తామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిని చేసి ఈ ప్రాంతాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు, శాసనమండలి చీఫ్ విప్



మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో కలిసి బీఆర్ఎస్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుండు

ఓట్లేయించుకున్నారని, ఎక్కువ అడిగితే మెడలో ఉన్న పుస్తెలు లాక్కెళ్లే దండుపాళ్యం, స్టూవర్టుపురం దొంగల ముఠాలుగా తయారయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఐదేళ్లు మంత్రిగా, ఐదేళ్లు స్పీకర్‌గా అవకాశమిచ్చి బాన్సువాడ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు ఇచ్చిన కేసీఆర్‌ను, కారు గుర్తుపై ఓటేసి గెలిపించిన ప్రజలను దగా చేసి రేవంత్‌రెడ్డి కింద చేరిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రోషముంటే రాజీనామా చేయాలని కేటీఆర్ సవాల్ చేశారు. పార్టీ మారిన పోచారంపై చర్యలు తీసుకోవాలని తాము స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే, తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పాడని, మరి బీఆర్ఎస్‌లో ఉంటే ఈ వేదిక మీద తన పక్కన ఎందుకు లేడని ప్రశ్నించారు.

### కులం.. మతం బువ్వ పెట్టవు

'బీడీ కార్మికులు తంబాకు వాసనతో ఆరోగ్యం పాడవుతుందని తెలిసినా కుటుంబ పోషణకు మగవాళ్లకు తోడుగా కొంతైనా సంపాదించాలని శ్రమిస్తారు. చిన్నప్పుడు దుబ్బాకలో ఓ శాలోళ్ల ఇంట్లో ఉండి చదువుకున్న కేసీఆర్‌కు బీడీకార్మికుల బాధలన్నీ తెలిసే రూ.2 వేలు ఆసరా పెన్షన్‌ను కల్పించాడు' అని కేటీఆర్ పేర్కొన్నారు. కులం, మతం బువ్వ పెట్టవని, మంచి గుణం ఉన్న నాయకుడిని ఎన్నుకుంటే.. మంచి జరుగుతుందన్నారు. మా కులపోడు.. మా మతపోడు అని ఎన్నికల్లో ఓట్లు వేయొద్దన్నారు. సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు ఆగాలని, వాళ్ల బతుకుల్లో మార్పు రావాలని బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇస్తే.. కాంగ్రెసోళ్లు బతుకమ్మ చీరలను బంద్ చేసి నేతన్నల బతుకులను ఆగం చేశారన్నారు. 'నా మీద కోపంతో రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తారట.. మనకు జిల్లాలు వద్దా.. పాలన ప్రజలకు చేరువ కావద్దా..' అని అడిగారు.

### తొండి సంజయ్ ఏం చేశారు?

కేంద్ర మంత్రిగా, రెండు సార్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్‌కి తొండి సంజయ్ అనే పేరు



సరిగ్గా సరిపోతుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రిగా ఉండి.. సిరిసిల్లకు ఏమైనా చేశాడా? రాష్ట్రానికి ఏమైనా తెచ్చాడా? అని ప్రశ్నించారు. దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కోవడం తప్ప ఏమీ చేయలేదన్నారు. మనకు మంచి చేసే వాళ్లకే ఓట్లు వేయాలని, మోసం చేసే వాళ్లకు కాదన్నారు. పలువురు నాయకులు ఇతర పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా.. కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా సభల్లో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్‌షిండే, జాజాల సురేందర్, బీఆర్ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్ఎల్‌లో భారీ అగ్ని ప్రమాదం

పోలీసు స్టేషన్ పరిధిలోని ఏసీ గార్డ్స్‌లో జరిగింది. ఉదయం 10.20 గంటల ప్రాంతంలో ప్రయోగశాల మొదటి అంతస్తు నుంచి పొగలు రావడాన్ని ఆఫీస్ బాయ్ క్రిష్ణ చూశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిఇచ్చారు. అప్పటికే ఆఫీసులో ఉన్న ముగ్గురు సిబ్బందితో కలిసి దట్టంగా వ్యాపించిన మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పొగధాటికి తట్టుకోలేక క్రిష్ణ అస్వస్థతకు గురికాగా, చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఐదు ఫైరింజన్లు, ఒక రోబో, రెండు వాటర్ ట్యాంకులతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఎంతో శ్రమించి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. నార్త్ జోన్ డీఐజీ శ్వేతా, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పగటి పూట అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ప్రమాదం సంభవించిన భవనం పక్కనే నవజాత శిశు సంరక్షణా కేంద్రం నిలోఫర్ ఆసుపత్రి ఉంది. మరొకవైపు అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. రాత్రి వేళలో జరిగి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని అంటున్నారు. ఎఫ్ఎస్ఎల్ అధికారుల ఫిర్యాదుతో నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తోనే జరిగిందా..? లేక ఇంకా ఏదైనా కారణమా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

### అధికారులు స్పష్టం చేస్తేనే...

ప్రమాదంలో హార్డ్ డిస్కులు, కేసుల ఫైల్స్, కంప్యూటర్లు, పేపర్స్, ప్లాస్టిక్ కవర్స్, శాంపిల్స్‌కు సంబంధించిన రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువులు ఎక్కువగా ఉండడంతో దట్టమైన పొగలు వ్యాపించాయని అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. అయితే, కాలిపోయిన వస్తువుల్లో ఓటుకు నోటు కేసు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసు, ఫోన్‌ట్యాపింగ్ కేసులకు సంబంధించి మొత్తం సమాచారం ఎఫ్ఎస్ఎల్‌లోనే ఉందా? అవన్నీ ఒరిజినల్స్ ఉన్నాయా..? లేదా ఎఫ్ఎస్ఎల్‌లో ఉన్నవి కేవలం నమూనా కాపీలా..? అన్నది అధికారులు స్పష్టం చేస్తే కానీ బయటకు వచ్చే అవకాశం లేదు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి ఒకరు మాత్రం ఈ ప్రధాన కేసుల ఆధారాలు ఇక్కడ ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. కేసుల దర్యాప్తులో భాగంగా విశ్లేషణ కోసం ఎఫ్ఎస్ఎల్‌కు పంపే ఏ రకమైన ఆధారాలైనా.. విశ్లేషించి నివేదిక రూపొందించిన తర్వాత వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు లేదా ఎక్కడి నుంచి విశ్లేషణ కోసం పంపారో ఆయా యూనిట్లకు పంపుతారని తెలిపారు. కొన్ని కేసుల్లో కోర్టులు సైతం ఎఫ్ఎస్ఎల్‌కు ఆధారాలు పంపుతాయని, అలాంటి కేసుల్లో విశ్లేషణ తర్వాత సదరు వస్తువులు, ఆధారాలను తిరిగి కోర్టులకే అప్పగిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఆధారాల విశ్లేషణ తర్వాత రూపొందించే నివేదికలకు సంబంధించిన కాపీలను మాత్రం ఎఫ్ఎస్ఎల్‌లో రికార్డు కోసం భద్రపరుస్తారని పేర్కొన్నారు. శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో బహుశా అలాంటి నివేదికలకు సంబంధించిన ప్రతులు కాలిపోయే అవకాశం ఉండొచ్చని వివరించారు.

### ఈ ల్యాబ్‌లో ఏం చేస్తారంటే..

రాష్ట్రంలో జరిగే నేర పరిశోధనకు ఈ ప్రయోగశాల శాస్త్రీయ సహాయం అందిస్తుంటుంది. హత్యలు, దోపిడీలు, లైంగిక దాడులు, మోసాలు వంటి కేసులకు సంబంధించిన సాక్షాధారాలు ఇక్కడే నిక్షిప్తమై ఉంటాయి. ఎక్కడ నేరం జరిగినా ఘటనాస్థలంలో సేకరించిన నమూనాల పరీక్ష ఇక్కడే చేస్తారు. ఈ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలలో వేలి ముద్రల పరిశీలన, రక్తం, వెంట్రుకలు, డీఎన్ఏ వంటి పరీక్షలు చేస్తారు. అలాగే తుపాకులు, బుల్లెట్ల పరిశీలన జరుపుతారు. వీటితోపాటుగా విషాలు, మత్తు పదార్థాల పరీక్షలు, సంతకాలు, నకిలీ పత్రాల పరిశీలన వంటివి చేస్తారు. అదేవిధంగా డ్రగ్స్, గంజాయి, హెరాయిన్ వంటి (నార్కోటిక్) పదార్థాల పరిశీలన జరుపుతారు.




### షార్ట్‌సర్క్యూట్‌తోనే...: డీసీపీ శిల్పవల్లి

షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం జరిగిందని డీసీపీ శిల్పవల్లి చెప్పారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఆధారాలు, సాక్ష్యాలకు కేంద్రంగా ప్రయోగశాల పనిచేస్తుందన్నారు. మంటల్లో కీలకమైన ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత రాలేదని, పూర్తిస్థాయి విచారణలో తేలుతుందని చెప్పారు.

### ఆ సమయంపైనే అనుమానాలు

ప్రభుత్వ కార్యాలయాలు సరిగ్గా ఉదయం 10 గంటలకు తలుపులు తెరుచుకుంటాయి. అప్పడే ఒక్కొక్కరు లోనికి వస్తుంటారు. ఉద్యోగులు వచ్చే సమయంలోనే అగ్ని ప్రమాదం సంభవించింది. కార్యాలయం తలుపులు తెరుచున్న సమయంలోనే ఇతరులు ఎవరైనా లోనికి ప్రవేశించారా? ప్రవేశిస్తే ఆ సమయంలో పోలీసు సెక్యూరిటీ ఆఫీసర్లు ఎక్కడున్నారు? అదే సమయంలోనే షార్ట్‌సర్క్యూట్ జరిగిందా లేక అంతకు ముందే జరిగిందా అనే కోణంలోనూ విచారణ చేపడుతున్నారు.

### హార్డ్ డిస్క్‌లు కాలిపోయాయి: అగ్నిమాపకశాఖ డీజీ విక్రమ్‌సింగ్ మాన్

ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై మాకు ఉదయం 10.20 గంటలకు ఫోన్ కాల్ వచ్చింది. ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి వెళ్లారు. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయి. సమీపంలోని మరో రెండు ఫైర్ టెండర్లు రప్పించాం. మొదటి అంతస్తులో వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ ఉంది, హార్డ్ డిస్కులు, కీలకమైన డాక్యుమెంట్లు మొత్తం మంటల్లో కాలిపోయాయి. సెకండ్ ఫ్లోర్‌లోని కెమికల్ ల్యాబ్‌కు మంటలు వ్యాపించకుండా నివారించాం. షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు అనుమానిస్తున్నాం. ఎమ్‌సీబీ వద్ద కేబుల్స్ సేకరించి పరీక్షిస్తున్నాం.

### ఓటుకు నోటు ఆధారాలు మాయం చేసేందుకే..: కేటీఆర్

ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. 'ఓటుకు నోటు కేసులో వాయిస్ రికార్డింగ్‌లు తొలగించడంతోపాటు, ఫోన్ ట్యాపింగ్ వంటి కల్పిత రాజకీయ కేసుల్లో సాక్ష్యాధారాల కొరతను కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారు' అని ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదంతో ఏ కేసులో ఆధారాలు చెరిపేసేందుకు మీరు ప్రయత్నిస్తున్నారు రేవంత్‌రెడ్డి అంటూ బీఆర్ఎస్ నాయకుడు క్రిశాంక్ పెట్టిన పోస్ట్‌ను రీట్వీట్ చేస్తూ కేటీఆర్ పైవిధంగా స్పందించారు.

## రేవంత్‌ది ద్రోహ చరిత్ర

ఆదర్శ్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఆర్అండ్ఆర్ కాలనీలో శనివారం కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ ఉద్రిక్తతకు దారితీసింది. ఈ కాలనీలోని ఏటిగడ్డకిష్టాపూర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభకు మాజీ మంత్రి హరీశ్‌రావు వస్తున్నారనే సమాచారంతో ఆ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆయనను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకులు పోటీగా నినాదాలు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో హరీశ్‌రావు ఆర్అండ్ఆర్ కాలనీకి రాకుండానే తూప్రాన్‌కు వెళ్లిపోయారు. దీంతో బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలు ఇక్కడికి చేరుకొని సభను కొనసాగించే ప్రయత్నం చేస్తుండగా... కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం చెప్పులు విసురుకుంటూ బాహాబాహీకి దిగారు. ఏసీపీ నర్సింహులు, గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీఛార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

### ఉప్పల్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్..

## రూ.85 కోట్ల పార్కు స్థలాలు స్వాధీనం

**బాబానగర్, నాచారంలలో మొత్తం 7వేల గజాల భూమికి రక్షణ**

**ప్రజావాణిలో స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు**

**కబ్జాకు గురైన స్థలాల చుట్టూ ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు**

**అక్రమ లేఅవుట్‌ను గుర్తించి చర్యలు తీసుకున్న యంత్రాంగం**

ఉప్పల్ మండలంలో కబ్జాకు గురైన విలువైన పార్కు స్థలాలను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. రెండు వేర్వేరు ప్రాంతాల్లో సుమారు రూ.85 కోట్ల విలువ చేసే 7వేల గజాల పార్కు భూములను కాపాడారు. స్థానికులు ప్రజావాణి కార్యక్రమంలో చేసిన ఫిర్యాదుల మేరకు అధికారులు ఈ చర్యలు చేపట్టారు. 1980లో వేసిన బాబానగర్ కాలనీ లేఅవుట్‌లో 3వేల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే కాలక్రమేణా ఈ స్థలాన్ని కొందరు అక్రమంగా 500 గజాల చొప్పున ప్లాట్లుగా విభజించి విక్రయించారు. దీనిపై స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, అసలు లేఅవుట్ పత్రాలను ధ్రువీకరించుకున్నారు. ఇప్పటికే కొంత భాగంలో నిర్మాణాలు జరగడంతో, మిగిలిన 2వేల గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేశారు. ఇది పార్కు స్థలమని పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఇదే తరహాలో, ఉప్పల్ మండలం నాచారంలోని కార్తికేయ నగర్‌లో కూడా పార్కు కోసం కేటాయించిన 5వేల గజాల స్థలాన్ని అధికారులు కాపాడారు. ఈ రెండు ప్రాంతాల్లో స్వాధీనం చేసుకున్న భూముల మొత్తం విలువ రూ.85 కోట్లుగా అంచనా వేశారు. ప్రభుత్వ భూములను కాపాడిన హైడ్రా అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్‌ను కాపాడుతున్నారన్న ే
## ంవంత్ రెడ్డి... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

**ముఖ్యమంత్రికి చేతకాక తమపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం**

**కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్న**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులను ఎప్పుడు అరెస్టు చేస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రశ్నించడం తెలిసిందే. వారిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రికి చేతకాక వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కానీ బాధ్యతారాహిత్యంతో తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌తో కలిసి ఉన్నామని చెప్పుకోవాలని వ్యాఖ్యానించారు. కిషన్ రెడ్డి వల్లనో, కేంద్ర ప్రభుత్వం వల్లనో చర్యలు తీసుకోవడం లేదని మాపై నిందలు వేయవద్దని అన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటానంటే రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది ముఖ్యమంత్రి, ఇక్కడి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తన పేరు లేదా కేంద్రం పేరు చెప్పి రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరని అన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్కరోజైనా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీని అడ్డుకోవడం కోసం సోనియా గాంధీ కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఒక్కటయ్యాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## జాతర ముగింపు.. టన్నుల కొద్దీ చెత్త, జంతు వ్యర్థాలతో... మురికికూపంలా మేడారం

**మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు**



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది. మేడారంతో పాటు కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు వంటి ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా జంతు, కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో సుమారు 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రతా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడి ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నాం అని వారు కన్నీటిపర్యంతమయ్యారు. జాతరలో పోగైన వ్యర్థాల్లో దాదాపు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటివి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 100 టన్నుల ఖాళీ బాటిళ్లలో చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటివి భూమిలో కలిసిపోయేవిగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యర్థాలను వేరు చేసి, మేడారం ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ట్రాఫిక్ మార్షల్స్‌కు 1 లక్ష ప్రమాద బీమా

## సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే): ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ 1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, "నో హాంకింగ్" వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. అనంతరం

స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు. చివరిగా మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడంలో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.



## ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్ యందు న్యాయవాదుల సమావేశం

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 07 : ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్ యందు న్యాయవాదుల అడ్ హాక్ కమిటీ ఏర్పాటు అంశంపై మేడిపల్లి కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో న్యాయవాదులు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, న్యాయవాదుల అవసరాల కోసం ముఖ్యంగా ఒక కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు అందరూ కలిసి కొన్ని తీర్మానాలు చేసుకోవడం జరిగింది. ఏకపక్షంగా ఏర్పాటు చేసిన కమిటీని ఏకగ్రీవంగా వ్యతిరేకించారు. ఏకపక్షంగా ఏర్పాటు చేసిన అడక్ కమిటీని రద్దు చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, బార్ కౌన్సిల్లో వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. సీనియర్ న్యాయవాదులు అందరూ కలుపుకొని ఒక కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించడం జరిగింది. ఉప్పల్ కోర్టులో కూడా సభ్యత్వ నమోదు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మట్టపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, నర్సింగోజు నరేష్ కుమార్, రామకృష్ణ,కిరణ్,వంశీ,విజయ్ వరుణ్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, పవన్, రాధికా,పలువురు సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు కొండంత వరం

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటాగోపాల్...

### కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేదింటి ఆడబిడ్డలకు కొండంత వరమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శనివారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ మండల కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ల చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 68 కళ్యాణ లక్ష్మి, 56 షాది ముబారక్ చెక్కులను ముఠా గోపాల్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ మండల్ తాసిల్దార్ రానా సింగ్ ప్రతాప్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, కాంగ్రెస్ యువ నాయకులు అరవింద్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్లు ఏం రాకేష్ కుమార్, వల్లల శ్యామ్ యాదవ్, శంకర్ ముదిరాజ్, వై శ్రీనివాస్, కొండ శ్రీధర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, కార్యదర్శులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పనులను సమీక్షించిన జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ



సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను శనివారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ కు రెండు వైపులా గల ప్లాట్ఫారం నెంబర్ వన్ ప్లాట్ఫారం నెంబర్ 10 లావైపు జరుగుతున్న పనుల పురోగతిని, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఎస్కలేటర్లు వెయిటింగ్ హాల్లో ప్లాట్ఫారం తనిఖీ చేశారు నిర్మాణం చేయబోయే బుకింగ్ ఆఫీస్, పార్కింగ్ స్టేషన్ ప్రాంగణం కు సంబంధించిన పనులను ఆయన పరిశీలించారు. అధికారులు జనరల్ మేనేజర్ కు పునరాభివృద్ధి పండ్లకు సంబంధించి ప్రణాళికలు పురోగతిలో ఉన్న పనులను గురించి వివరించారు. ప్రాజెక్టును ప్రయాణికుల సౌకర్యాలను సకాలంలో పూర్తి చేయడానికి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు భద్రత రక్షణ పాటిస్తూనే ప్రయాణికులకు సులభమైన రాకపోకలు కల్పించాలని సూచించారు. పనులు కొనసాగుతున్న సమయంలో జన సమూహ నిర్వాహన, మెరుగైన భద్రతా చర్యలు పటిష్టమైన ప్రయాణికుల సహాయ యంత్రాంగాలను అమలు చేయడం ద్వారా ప్రయాణికులు కలిగే సౌకర్యాన్ని కనిష్ట స్థాయికి తగ్గించాలని అధికారులను ఆదేశించారు.

## నాళాల పూడికతీత పనులు త్వరగా మొదలు పెట్టాలి

### జిహెచ్ఎంసి ముందుండి సమస్యలను పరిష్కరించాలి...

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...



సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోవు వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని నాళాల పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని కాలయాపన చేయకూడదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు శనివారం గాంధీనగర్ డివిజన్ లోని సంజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తు నిర్మాణానికి 14 లక్షల వ్యయం, జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణానికి 30 లక్షల వ్యయంతో నిర్మాణ పనులను రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ లతో కలిసి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిహెచ్ఎంసి కి సంబంధించిన పాలకవర్గం సమయం త్వరలో ముగుస్తుందని అందువలన పెండింగ్లో ఉన్న రోడ్డు, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాల్స్, వీధిలైట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సంబంధించినటువంటి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారుల ఆదేశించారు. బస్తీల్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆ సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి ముందుండి పరిష్కరించాలన్నారు. వర్షాకాలం జూలైలో స్టార్ట్ అవుతుందని కాబట్టి నాళాల పూడికతీత పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. అధికారులు తాపీగా మార్చ్ ఏప్రిల్ మధ్యలో నాలా పూడిక తీత పనులు చేపడుతున్నారని దానివల్ల సమయం సరిపోక వర్షపు నీరు ఎక్కడికక్కడ ఆగిపోతుందని వెంటనే నాలాల పూడికతీత చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు అరవింద్ కుమార్ యాదవ్, ముఠా జై సింహా, వినయ్ కుమార్, డివిజన్లో అధ్యక్షులు రాకేష్ కుమార్, గుర్రం శంకర్, నాయకులు ఆనంద్, మీడియా ఇంచార్జ్ ముచ్చకృత ప్రభాకర్, తదితరు నాయకులు పాల్గొన్నారు.



హైదరాబాద్ లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరిగిన "దివియోహం" దివ్య సిద్ధేశ్వర మహోత్సవం - 2026 లో సిద్ధగురువర్ సిద్ధేశ్వర్ బ్రహ్మరిషి గురుదేవ్‌ల దివ్య ఆశీస్సులు పొందిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రయ.

## క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని, తనని తాను రక్షించుకునే నమ్మకాన్ని కలిగిస్తాయి...



### తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ చైర్మన్, మహేశ్వర్.

సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగిస్తాయని తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ చైర్మన్, మహేశ్వర్ చెప్పారు. శనివారం 9 వ తెలంగాణ స్టేట్ తైక్వాండో ఛాంపియన్షిప్, సబ్ జూనియర్, సీనియర్, 2026 పోటీలు గచ్చిబౌలి స్టేడియం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ చైర్మన్, మహేశ్వర్, జనరల్ సెక్రెటరీ మీర్ వహాజ్ అలీ ఖాన్, కోషాధికారి మారుతి వరప్రసాద్ లు హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొంది చుకోవచ్చున్నారు. పిల్లలను ఉత్తమ క్రీడా కారులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 600 మంది పాల్గొనగా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, నరసింహ, బి. కృష్ణ, రమేష్ లు విజేతలకు సర్టిఫికేట్లు అందజేశారు.



## ఫేక్ లోన్ ఆప్‌లకు స్పందించవద్దు

### గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోరాదు: ఏసిపి శశాంక్ రెడ్డి...

### వారసిగూడలో సైబర్ క్రైమ్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫేక్ లోన్ యాప్లకు స్పందించవద్దని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోరాదని చిలకలగూడ ఏసీపి కే శశాంక్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం వారసిగూడ పోలీసులు.. వారసిగూడ రాంనగర్ కాలనీలో సైబర్ క్రైమ్ నేరాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిలకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి మాట్లాడుతూ.. ట్రేడింగ్ లో అధిక లాభాలు వస్తాయని ఆశపడి పెట్టుబడులు పెట్టరాదన్నారు. బ్యాంక్ అధికారులమని చెప్పి ఫోన్ చేస్తూ ఆధార్ కార్డు అప్డేట్ చేయమని వ్యక్తిగత వివరాలు అడిగితే ఎవరు ఇటువంటి మోసపూరిత కాల్స్కు స్పందించవద్దని తెలియజేశారు.గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వాట్సాప్ లో కాళ్లు వస్తే మాట్లాడరాదని, మెసేజ్ పంపి మీ పిల్లలు కేసులు ఇరుక్కున్నారని డబ్బులు చెల్లిస్తే వదిలిపెడతామని చెబితే నమ్మరాదన్నారు. మీకు తెలిసిన వారి ఫోటోలు డిపి గా పెట్టుకొని డబ్బులు పంపమని మెసేజ్ చేస్తే స్పందించవద్దన్నారు. వాట్సప్ ఇన్స్టాగ్రామ్ లలో జాబులు ఇప్పిస్తామని మెసేజ్ పంపిస్తారని వాటికి స్పందించరాదని ఫేక్ లోన్ ఆప్ లకు స్పందించ వద్దని, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఉపయోగించి ఎక్కువ మొత్తంలో డబ్బులు లావాదేవీలు జరిగిన వనీ బెదిరించి డబ్బులు పంపించమని ఎవరైనా ఫోన్ చేసినా నమ్మ వద్దని, మరి కొంతమంది మోసగాళ్లు వర్క్ ఫ్రం హోమ్ అని చెప్పి మీ వద్ద డబ్బులు లాగుతారని అట్లాంటి మెసేజ్లను నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఈడి నుంచి సిబిఐ నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి మీయొక్క పాస్పోర్ట్ ఉపయోగించి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నారని వాటిని ముంబై ఎయిర్పోర్టులో పట్టుకున్నామని చెప్పి ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు అడుగుతున్నారని ఇలాంటి వాటికి స్పందించవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల్లో 1930 కి ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు. అలా తెలియజేస్తే హైదరాబాద్ కమిషనరేట్లోని ఐసీసీ లో జీరో ఎఫ్ ఐ ఆర్ చేసి మీరు నివసించే ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ కి పంపిస్తారని సంబంధిత పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదవుతుందని మీయొక్క అమౌంట్ ఫ్రీజ్ చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరసిగూడ ఇన్స్పెక్టర్ రాజేందర్, సెక్టార్ ఎస్సై మల్లికార్జున్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావిని తీర్చిదిద్దిన ధీశాలి, త్యాగశీలి మాత రమాబాయి అంబేద్కర్

## డప్పు మల్లికార్జున్ మాదిగ...



సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రపంచ మేధావిని తీర్చిదిద్దిన ధీశాలి, త్యాగశీలి మాత రమాబాయి అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ చెప్పారు. శనివారం పార్సిగుట్ట లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎంఎస్పి సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు ఎడ్ల రుద్ర మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా రామా బాయ్ అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డప్పు మల్లికార్జున్ మాదిగ హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత సహచరిగా, ఆయన జీవితంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో, చేసిన ప్రతి పోరాట, హక్కుల ఉద్యమ ఘట్టాల్లో ఆ మాతృమూర్తి చేసిన త్యాగం వెలకట్టలేనిదనీ, తన భర్త చదువుకు పిడకలమ్మి పస్తులుండి పైస పైసా కూడబెట్టి పంపడం ఒక భాగమైతే, తన కుమారులు కండ్ల ముంగట చనిపోతున్న ఆకడుపుకోతను, పుట్టెడు దుఃఖాన్ని కడుపున దిగమింగుకుని అన్ని తానై ముందుకు నడిపిన ధీశాలి అని అన్నారు. నేను చీకట్లో బతుకుతున్న రేపటి తరాలకు వెలుతురు రావాలంటే నువ్వు బాగా చదవాలి అంటూ మానసిక, కుటుంబ, ఆర్థిక, సమాజ ఇబ్బందులు తన ధరికి చెరనీయకుండ బాబాసాహెబ్ ను నడిపించిన ఆదర్శమూర్తి అని చెప్పారు. తాను అనారోగ్యానికి గురై మరణించే పరిస్థితులు ఉన్నా ఆవిషయం తన భర్తకు తెలిస్తే కృంగిపోయి ఆశయ సాధన పోరాటానికి భంగం వాటిల్లుతుందని తెల్పకుండ మరణించేంత వరకు మన వర్గాల కోసమే తపించిన త్యాగశీలి అని, తల్లి శ్రమ, చేసిన కష్టం, నేటి తరం కోసం పడ్డ తపన, అంబేద్కర్ ను నడిపిన విధానం, భర్త తోడుగా లేకున్నా అన్ని తానై కుటుంబాన్ని నడిపిన తీరు, ఈసమాజ అభ్యున్నతి కోసం అందించిన కృషి అంతా చారిత్రాత్మకమైనది.. నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమైనది. రమాభాయి, అంబేద్కర్ కలలు కన్న సమాజం కోసం, సమానతలు లేని సమాజ నిర్మాణం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో శ్రమిస్తామని, వారి ఆశయాల్ని, స్వప్నాల్ని సాకారం చేసేలా అన్ని వర్గాలను ఏకం చేసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ మాదిగ మైనార్టీ నాయకులు అలీ భాయ్, బొల్లు శ్రీనివాస్ , తుమ్మల శివప్రసాద్, సూరారం సుజాత మాదిగ, వెంకటేష్, కృష్ణంరాజు, నవాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా పేద మధ్య తరగతి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం సిగ్గు చేటని, ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యానగర్ చౌరస్తాలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ మాట్లాడుతూ స్కాలర్షిప్ లు ప్రభుత్వం పెట్టే బిక్ష కాదని, అది విద్యార్థుల హక్కు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టో లో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేస్తామని చెప్పారని ఇప్పటికీ దాని ఊసే లేదనీ గుర్తు చేస్తున్నామన్నారు. రేవంత్ రెడ్డి లాగా విదేశాలకు వెళ్లి యూనివర్సిటీల్లో ప్రత్యేక తరగతులు విని చదువుకునే స్థోమత మాకు లేదని అన్నారు. తక్షణమే పెండింగ్లో లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను, మంత్రులను, ముఖ్యమంత్రి ని రాష్ట్రంలో తిరగనివ్వకుండా ఎక్కడిక్కడ అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజు, విద్యానగర్ విభాగ్ కన్వీనర్ హరిప్రసాద్, విద్యానగర్ జిల్లా కన్వీనర్ సాయి తేజ, హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ నందిని, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆకాష్, చందు, ఓయూ ప్రెసిడెంట్ శేఖర్, విద్యానగర్ టౌన్ సెక్రటరీ అనిల్, హిమాయత్నగర్ టౌన్ సెక్రటరీ రాహుల్, చీకడ్పల్లి టౌన్ సెక్రటరీ మణిదీప్, కాచిగూడ టౌన్ సెక్రటరీ యువరాజ్, కార్యకర్తలు పవన్, హరి చరణ్, శివ, ప్రణవ్, అక్షయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం శ్రమించాలి

### - డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్

### సీనియర్ నాయకులు గండికోట కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 2000మంది చేరిక

సికింద్రాబాద్ (వాయిస్ టుడే): మాణికేశ్వర్ నగర్కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వడ్డెర బస్తీ ప్రముఖులు, కుల సంఘాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సీనియర్ నాయకులు గండికోట కుమార్ నేతృత్వంలో జరిగిన చేరిక కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, సికింద్రాబాద్ ఇంచార్జి ఆదం సంతోష్కుమార్లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతకంటే ముందుగా మాణికేశ్వర్నగర్ కమాన్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జై కాంగ్రెస్ నినాదాలతో మాణికేశ్వరనగర్ ప్రాంతం హోరెత్తింది. ఈ సందర్భంగా దీపక్ జాన్, ఆదం సంతోష్ తదితరులు మాట్లాడుతూ వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలనీ కోరారు. అందుకుగాను పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్ర మంత్రితో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7( వాయిస్ టుడే): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మున్సిపాలిటీలోని 3వ వార్డు,19 వ వార్డులు మరియు 14 మరియు 15 వార్డులలో నిలబడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ లో రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అజారుద్దీన్ తో కలిసి ఎన్నికైన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి నర్సారెడ్డి , సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మరియు కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అసదు బాయ్ ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తా: ఆదం సంతోష్

## గండికోట కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...



సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న మూడేళ్లలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తానని సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ సవాల్ విసిరారు. సీతాఫల్మండి డివిజన్ మానికేశ్వరీనగర్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు గండికోట కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. దాదాపు 500 మంది యువకులు, బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్, అసెంబ్లీ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ పద్మారావు పాలనతో సికింద్రాబాద్ ప్రజలు విసిగిపోయి ఆయనను తన సొంత నియోజకవర్గం అయిన సనత్ నగర్ లోనే ఉండమని హితవు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. పద్మారావు తనంతట తానే ఎన్నికల నుంచి తప్పుకుంటాడని జోస్యం చెప్పారు. సికింద్రాబాద్ ప్రజల బాగు కోసం తను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. సికింద్రాబాద్ జిల్లాకు సంబంధించిన ప్రతీ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ జిల్లాలో మెజారిటీ కార్పొరేటర్ సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. గండికోట కుమార్ మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో సీతాఫల్ మండి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మెజార్టీ డివిజన్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గాంధీలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాక చౌరస్తాలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని పోలీసులు గాంధీ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన లాలాగూడ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 3న ఓ 45 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి అపస్మారక స్తితిలో తార్నాక చౌరస్తా వద్ద ఫుట్పాత్ పై పడి ఉన్నాడని స్టానికులు లాలాగూడ పోలీసులకు సమాచారం అందించారనీ, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతన్ని వైద్యం కోసంగాంధీ ఆసుపత్రికి తరలించామన్నారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ వ్యక్తి ఈ నెల 5న మృతి చెందాడనీ, అయితే ఆ వ్యక్తికి సంబంధీకులు ఎవరూ రాకపోవడంతో పోలీసులు ఆ డెడ్ బాడీని గాంధీ మార్చురిలో భ్రద పరిచారు. మృతుడి వయస్సు 40నుంచి 45ఏళ్ల వరకు ఉంటుందని, సంబందీకులు ఎవరైనా గుర్తిస్తే తమను సంప్రదించాలని లాలాగూడ పోలీసులు తెలిపారు.



## గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 7(వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్ క్రిష్ణ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం భాగంగా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి 6వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గండి స్వప్న మద్దతుగా ఉదయం 6:30 నుండి 10:30 గంటల వరకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### - హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఓల్డ్ రామంతాపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా షాగా శ్రీధర్ , సభ్యులుగా చిట్టికల కృష్ణా, ముదిగొండ అరుణ్ సాయి,శేఖర్ పంతులు,సీమకండ్ల జంగయ్య, శిరీష్ గౌడ్,కాసరేల్ల శేఖర్ రెడ్డి, మెంగ శోభ,ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ సురేందర్,ఎండోమెంట్ అధికారి ప్రణీత్ సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి,మహ్మద్ తౌఫిక్, రఫిక్,మేడిపల్లి విశాల్ రెడ్డి,నామ్ రాజి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,కంది శ్రావణ్ రెడ్డి,బొడ్డు పల్లి రవి,జలీల్ పాషా,శామ్యూల్,ముత్యాల జంగయ్య,ముత్యాల బాబు,పెద్దిరాజు సందీప్ కుమార్, పంతులూరి భాస్కర్,సతీష్ గౌడ్,శిరీష్ గౌడ్,విజయ్, కె. స్వామి, కాశీం గౌడ్,నాగమల్లయ్య,కాశమల్ల శంకర్, శంకర్ గౌడ్, బెస్త భాస్కర్, చింటూ, సచిన్, సలీం, రామ్ రాజు,నయీం, మెంగా రవి, సంతోష్, పెంటయ్య, యాదగిరి రెడ్డి, జంగా రెడ్డి, సంధ్య రాణి, అంబిక, గాయత్రి. తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సురేష్, జనరల్ సెక్రటరీగా ఎండీ జక్రియా



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సురేష్, జనరల్ సెక్రటరీగా ఎండీ జక్రియా రామంతాపూర్(రామంతాపూర్,వెంకట్ రెడ్డి నగర్, హబ్సిగూడ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ధూపాటి సురేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎ.విజయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎం. ఆశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి.జక్రియా, కార్యదర్శిగా పి.నర్సిములు, కోశాధికారిగా యాదగిరి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ముత్యం రెడ్డి, కె. రాజు, షేక్ పాషాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ జర్నలిజం విలువలకు కట్టుబడి నీతి, నిజాయితీ తో క్లబ్ పనిచేస్తుందని, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

## జనహిత..కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- జనహిత మరియు కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. రామంతపూర్ సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ శాఖ సభ్యుల సహకారంతో ఈ శిబిరం సక్రమంగా ఏర్పాటు చేయబడింది. ఈ వైద్య శిబిరంలో వివిధ నైపుణ్యాలున్న పదిమంది వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా పేద మరియు నిరుపేదలకు ఈ శిబిరం ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. మొత్తం 300 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో వైద్య సేవలను పొందారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పేదలకు అండగా నిలుస్తూ సేవ చేస్తున్న జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముతినేని జగదీష్, రాష్ట్ర బిజెపి మెడికల్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ సునీల్, కుమారస్వామి, శాఖ సభ్యులు నాగన్న, సత్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంజయ్, శ్యామ్ హరి ప్రసాద్ భవాని ప్రసాద్ జగన్ మోహన్ పురుషోత్తం దాము సత్యనారాయణ జె విక్రం బి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.


## ఉప్పల్ భగాయత్‌లో అభివృద్ధి పనులకు రూ.19 కోట్ల నిధులు మంజూరు

### హెచ్ఎండీఏ లే అవుట్ కాలనీ వాసులకు నిధుల మంజూరు పత్రాలను అందజేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లో పలు అభివృద్ధి పనులకు రూ.19 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. నిధుల మంజూరు పత్రాలను శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పరమేశ్వర్‌రెడ్డిగారితో కలిసి కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి భగాయత్ కాలనీవాసులకు అంద చేశారు.

**మంజూరైన పనులు, నిధుల వివరాలు**

-రూ.9.80 కోట్లతో లే అవుట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం.-రూ.6 కోట్లతో కమ్యూనిటీ సెంటర్ భవనానికి, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు కంపౌండ్ వాల్ నిర్మాణం. ఇదే కాకుండా ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా అభివృద్ధి, వాచ్‌మెన్ గది, గ్రీనరీ ఏర్పాటు, తదితర పనులను చేపట్టనున్నారు.-రూ.3.10 కోట్లతో లే అవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణకు కంపౌండ్ వాల్స్ నిర్మాణం. కార్యక్రమంలో శ్రీనివాస్ రావు,గోనె అర్జున్ రెడ్డి,రవీందర్ రెడ్డి,ఈగ సంతోష్ ముదిరాజ్, పూజల ప్రభాకర్,శ్రీహరి,చంద్రశేఖర్ రెడ్డి,శివ ప్రసాద్ రావు,బాలయ్య,శ్రీధర్ రెడ్డి, రాజు,వినోద్,సప్తగిరి రెడ్డి,సోమ్ జంగయ్య,గౌరిగ రాజేందర్,సోమ్ బాల్ రాజ్ పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చని కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

## - ప్రజలకు ఎంపీ వద్దిరాజు పిలుపు



హైదరాబాద్ (వాయిస్ టుడే): కాంగ్రెస్ పాలకులు ఇటీవలి కాలంలో ప్రజలపై కోపంగా వ్యవహరిస్తున్నారని, వారికి అసలు ఎందుకు కోపం వస్తోందో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు చీటికిమాటికి ఆగ్రహంతో స్పందించడం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. గత రెండేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధికి ఏమి చేశారో, ప్రజలకు చేసిన మేలేమిటో చెప్పాలని కాంగ్రెస్ నాయకులను ఎంపీ రవిచంద్ర నిలదీశారు. కాంగ్రెస్ నాయకుల అసమర్థత, అరాచక పాలనపై రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, యువత, విద్యార్థుల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను మార్చేందుకు, ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు సజావుగా జరగాలని ప్రజలు కోరుకుంటున్నప్పటికీ, పాలకుల అనాలోచిత వైఖరి వల్ల భిన్నమైన వాతావరణం ఏర్పడటం విచారకరమన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి, బీసీ నాయకుడు వనమా వెంకటేశ్వరరావును గౌరవించకుండా ఓసీ అభ్యర్థిని పోటీ పెట్టడం శోచనీయమన్నారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మరింత సంఘటితమై కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ వద్దిరాజు ప్రజలకు పిలుపునిచ్చారు.




## విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

### గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ అరవింద్ మాథూర్

హైదరాబాద్, ఫిబ్రవరి 07: నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం ద్వారానే కెరీర్లో అత్యుత్తమ అవకాశాలు అందిపుచ్చుకునేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుందని గ్లోబల్ పీపుల్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఆరవింద్ మాథూర్ అన్నారు. అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గుంతపల్లిలోని ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు శనివారం జరిగిన 'టెక్ ఇగ్నేట్ - 2026' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచకోవాలని సూచించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతికతకు ఊతమిచ్చేలా విద్యా సంస్థలు పనిచేయాలని అన్నారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధమయ్యే విధంగా తీర్చిదిద్దుతున్నందుకు అవంతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ రావు గారిని ఆయన అభినందించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాయపూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వి రమణ మాట్లాడుతూ ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ ల్లో పాల్గొనడం చాలా మంచిదని, తెలియని విషయాలను ఎన్నో నేర్చుకోవచ్చుని వివరించారు. ఇలాంటి ఫెస్ట్ లు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు, ఎంఎస్ఎంఈ హైదరాబాద్ డిప్యూటీ మేనేజర్ అబ్దుల్ ఖాదర్, ట్రిపుల్ ఐటీ డీఎం కర్నూల్ కళాశాల ప్రొఫెసర్ నాగరాజు, అవంతి కళాశాల డైరెక్టర్ వై. జయప్రద, ప్రిన్సిపాల్ పిహెచ్వీ శేషతల్పసాయి, కళాశాల ఇంచార్జీ బోసుబాబు, పీఆర్ ఓ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నియమ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న నగదు పట్టివేత



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, అగ్రహారం వద్ద ఉన్న ఎఫ్ఎస్టి చెక్‌పోస్ట్ లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టిఎస్ 21 5555 నంబర్ గల కారును పోలీస్ బృందం ఆపి తనిఖీ చేయగా, కార్ డ్రైవర్/యజమాని అనందుల శ్రీనాథ్, తండ్రి: మురళి, నివాసం: జగిత్యాల అనునతడు తన కారులో లెక్కలలో లేని, అనుమానాస్పదమైన నగదు రూ. 2,00,000/- (రూపాయలు రెండు లక్ష) తీసుకెళ్తున్నట్లు గుర్తించి ఆ నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు చట్టపరమైన విధానాల ప్రకారం, ఎఫ్ఎస్టి బృంద ఇన్‌చార్జ్ మీర్జా అఫజల్ హహ్మెద్ బేగ్ వీరూ పంచుల సమక్షంలో (పంచనామా సాక్షుల) స్వాధీనం చేసుకొన్నారు. ఆ నగదు యొక్క మూలం ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ / దర్యాప్తు కొనసాగుతోందని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఖ.కృష్ణ తెలిపారు.

## అంగన్ వాడీ చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ

### చిన్ననాటి నుంచే పిల్లలకు క్రమశిక్షణ అలవర్చాలి

### సర్పంచ్ అలువాల శంకర్



చిగురుమామిడి, ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్‌లను అందజేశారు. కార్యక్రమం అంతా సంతోషకర వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అలువాల శంకర్ మాట్లాడుతూ, చిన్నారులను పిన్న వయసు నుంచే క్రమశిక్షణతో పెంచాలని, మంచి అలవాట్లను అలవరచుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చిన్నతనంలోనే మంచి విలువలు అలవడితే భవిష్యత్తులో వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి కేంద్రాల ద్వారా సరైన పోషకాహారం అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అలాగే పిల్లల అవసరాలకు అనుగుణంగా అంగన్వాడి కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పిల్లల విద్యాభ్యాసాన్ని సులభంగా, అర్థమయ్యే విధంగా బోధించేందుకు అంగన్వాడి టీచర్లు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచే నాణ్యమైన విద్యకు పటిష్టమైన పునాది వేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యులు కోల ప్రభాకర్, అంగన్వాడి టీచర్లు కోల శారద, నర్సింగోజు పద్మ, ఆయా కొత్తపెల్లి సుజాత, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్త సంధ్య, గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలకు రూ.10 లక్షల భారీ విరాళం

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే) : పేద మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలలో చదివి, కష్టసాధ్యమైన ప్రయాణం ద్వారా అమెరికాలో డాక్టర్‌గా స్థిరపడ్డ డా. కుసుమ విట్టల్ మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. తాను చదువుకున్న కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల, సిరిసిల్లకు రూ.10 లక్షల విరాళం అందజేసి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాట వేశారు. ఈ సహాయం 6వ నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థులందరికీ వారి విద్యా అవసరాలు, మౌలిక వసతులు, ప్రతిభాభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ఈ విరాళం అందించడం విశేషం. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తన మూలాలను మరవకుండా, తాను ఎదిగిన పాఠశాలకే తిరిగి చేయూతనివ్వడం ఆయన దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఈ విరాళం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ, మేము కూడా ఉన్నత స్థానాలకు చేరగలం అనే ఆశను రగిలిస్తోంది. డా. కుసుమ విట్టల్ సేవా భావానికి సిరిసిల్ల ప్రజల హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# సుందరగిరి గ్రామంలో మంచినీటి సరఫరాపై సమగ్ర సమీక్ష

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు



చిగురుమామిడి, ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే): గ్రామ ప్రజలకు నిరంతరంగా, స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అమలవుతున్న మంచినీటి సరఫరా వ్యవస్థపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో ఈ సమీక్ష నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జ్ఞానేశ్వరి, గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లైన సంపత్ కుమార్, ఉపసర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, శ్రీమూర్తి శ్రీనివాస్, గిరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి, మంథని ప్రియాంక, నాంపల్లి శిరీష, పెసరి ప్రమీలతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షలో భాగంగా గ్రామంలో ఉన్న బోరు బావులు, వాటర్ ట్యాంకులు, మోటార్లు, పైప్‌లైన్లు, గేట్ వాల్వులు తదితర మౌలిక వసతుల పనితీరును అధికారులు, ప్రజాప్రతినిధులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనిచేయని మోటార్లను వెంటనే మరమ్మతు చేయాలని, లీకేజీలు ఉన్న పైప్‌లైన్లను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు నీటి సరఫరా జరగకపోవడంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయా ప్రాంతాలకు తక్షణ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష గారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వేసవి కాలంలో నీటి కొరత తలెత్తకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

గ్రామపంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయం, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకొని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## తూప్రాన్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లి; ఫిబ్రవరి7(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో తూప్రాన్ మున్సిపాలిటీకి అబ్జర్వర్‌గా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14, 15 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులు స్వప్న, రాధికా శ్రీనివాస్, సబితా నగేష్, అన్నపూర్ణ తదితరుల విజయానికి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలను పరిష్కరించగల ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొంటూ, అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తూప్రాన్ మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఘంటా శ్రీనివాస్ గౌడ్, అలాగే స్థానిక నాయకులు ఎలక్షన్ రెడ్డి, నందాల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు.

## మూసాపేట్ అంబేద్కర్ నగర్‌లో ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి; ఫిబ్రవరి7(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో త్యాగశీలి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన సమయంలో కుటుంబ పోషణ బాధ్యతను భుజాన వేసుకుని రమాబాయి చేసిన త్యాగం, పోరాటం ప్రతి మహిళకు ఆదర్శమని అన్నారు. సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ సాగించిన పోరాటంలో ఆయనకు అండగా నిలిచిన మహోన్నత మహిళ రమాబాయి అని గుర్తు చేశారు. అంబేద్కర్--రమాబాయి దాంపత్య జీవితం నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెల్ల రాము, పెరుమండ్ల గోపాల్, బొమ్మర్తి దశరథ్, గురజాల గోపి, గురజాల నితిన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధానకార్యదర్శి కాసుల వినోద్

హైదరాబాద్, ఫిబ్రవరి 07: కురవి శ్రీ వీరభద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ అన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈనెల 16వ తేదీన శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లపై శనివారం కాచిగూడలోని సేవా సమితి కార్యాలయంలో ప్రతినిధులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాసుల వినోద్ మాట్లాడుతూ.. గత 8 సంవత్సరాలుగా ప్రతి ఏటా 4వేల మందికిపైగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటిలాగే ఈసారి కూడా చేపట్టనున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమ ఏర్పాట్లపై పలువురు తమ సలహాలు, సూచనలు ఈ సందర్భంగా తెలియజేశారు. జ్ఞాన సాధనకు భక్తి, వైరాగ్యం, తపస్సు, పఠనం, జపం లాంటి అనేక మార్గాలు ఉన్నాయని, వాటిల్లో సులభంగా ఫలితాన్నిచ్చేది భక్తి మార్గమని ఆయన అన్నారు. భక్తి భావం ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు నాలుగు రోజుల పాటు మహబూబాబాద్ జిల్లా కురవి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయం వద్ద తమ సేవలను అందించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వీరభద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన మేకల దామోదర్ రెడ్డి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లిఖార్జున్, సీనియర్ అడ్వొకేట్స్ కొండూరు వినోద్ కుమార్, కానుగు దేవేందర్, ఎం.నగేష్. ఎం. దీపిక, చిత్తరంజన్, మించు ఆనంద్వు, ఎం.విష్ణువర్ధన్ రావు, కె.రమణ, నర్రా సాయికిరణ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్ లో బీజేపీ ప్రచారం

### ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న బండారి గాయత్రి దేవి

కరీంనగర్, ఫిబ్రవరి 07: నగరంలోని 9వ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి బండారి గాయత్రి దేవి ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో ప్రచారం చేశారు. తనను గెలిపిస్తే డివిజన్ లోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నగరపాలక సంస్థలో బీజేపీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కేంద్రం స్మార్ట్ సిటీ గా నగరాన్ని ఎంపిక చేస్తేనే అభివృద్ధి సాధ్యపడిందని, బీజేపీతోనే కరీంనగర్ రూపురేఖలు మారుతాయన్నారు.





## పాఠశాలలకు ఎఫ్ఎల్ఎస్‌పై దిశానిర్దేశం

కరీంనగర్, ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే):జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల హెడ్‌మాస్టర్లు,కారస్పాండెంట్లకు ఎఫ్ఎల్ఎస్ పై ప్రత్యేక దిశానిర్దేశ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎస్ మిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు రాండమైజేషన్ విధానంలో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ ఎంపికలో ప్రభుత్వం గానీ, ప్రైవేట్ పాఠశాల గానీ ఎటువంటిదైనా ఎంపిక కావచ్చని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా ఈ ఎంపికలో ముందుండాలన్న లక్ష్యంతో ప్రైవేట్ పాఠశాలలను కూడా ఎఫ్ఎల్ఎస్ కు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇంగ్లీష్ మరియు గణితాల ఎఫ్ఎల్ఎస్ మోడల్ టెస్ట్ పేపర్లు,వాటి నిర్మాణ విధానం,అలాగే విద్యార్థులను ఎలా సిద్ధం చేయాలి అనే అంశాలను కలెక్టర్ సవివరంగా వివరించారు.3వ తరగతి ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు ఎస్సిఈఆర్టి రూపొందించిన ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్ పేపర్లు మరియు ఐటమ్ బ్యాంక్ పై జూమ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.మండల విద్యాధికారులు ఈ అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి,ప్రైవేట్ పాఠశాలలకు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్టులు నిర్వహించి పరీక్షా విధానానికి అలవాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే ఎఫ్ కోసం రెండు మాక్ టెస్టులు నిర్వహించామని,ప్రభుత్వ విద్యార్థులను పూర్తిగా సన్నద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్,జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి,మండలవిద్యాధికారులు, ప్రైవేట్ పాఠశాలల బాధ్యులు పాల్గొన్నారు.



## హుజురాబాద్‌ను జిల్లా చేయాలని హోరెత్తిన నినాదాలు

### – జె ఏ సి నాయకుల అరెస్టులు

హుజురాబాద్ ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే); హుజురాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్‌తో జేఏసీ నాయకులు తమ పోరాటాన్ని ముమ్మరం చేశారు. శనివారం పట్టణంలో పర్యటించిన రాష్ట్ర మంత్రులకు జిల్లా సాధన జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేసి, తమ ఆకాంక్షను చాటిచెప్పారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని డిసీఎంఎస్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు జిల్లా ఇన్చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు తరలివచ్చి మంత్రులను కలిశారు. హుజురాబాద్ జిల్లా ఏర్పాటు చారిత్రక అవసరమని, దీనివల్ల ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జేఏసీ నాయకులు మంత్రులకు వివరించారు. వినతిపత్రం అందజేస్తున్న సమయంలో "హుజురాబాద్ జిల్లాను వెంటనే ప్రకటించాలి" అంటూ నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం ఒక్కసారిగా వేడెక్కింది.

### పోలీసుల జోక్యం – నాయకుల అరెస్ట్...

సభలో నినాదాలు మిన్నంటడంతో అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. శాంతిభద్రతల దృష్ట్యా జేఏసీ నాయకులను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ భీమ సదానందం, మాజీ ఎంపీపీ వెంకట్రాజం మరియు ఇతర ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. న్యాయమైన డిమాండ్‌ను మంత్రుల దృష్టికి తీసుకెళ్తుంటే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని జేఏసీ నాయకులు మండిపడ్డారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, హుజురాబాద్ జిల్లా అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.



## వేసవిలో నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు

### బావుసాయిపేట సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా

కోనరావుపేట, ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే): కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామ ప్రజలకు రానున్న వేసవి కాలంలో ఎదురయ్యే నీటి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని, గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా మరియు పాలకవర్గం సభ్యులు ముందుచూపుతో క్షేత్రస్థాయిలో పర్యటించారు.

గ్రామంలోని తాగునీటి వనరులను, బావులను మరియు పైపులైన్ల పరిస్థితిని వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎండాకాలంలో ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ప్రజల సౌకర్యార్థం నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

**అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు ఐడీఓసీలో పీపీటీ ద్వారా శిక్షణ.**



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 07 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న 26వ వార్డు బీజేపీ అభ్యర్థిని కొండపర్తి విజయ

జమ్మికుంట ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 26వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థినిగా బరిలో నిలిచిన కొండపర్తి విజయ ప్రచారంలో వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, తాను కౌన్సిలర్‌గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం, పేదల గృహ సమస్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా సమావేశమవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు. విజయ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, బీజేపీ జెండాలు ఎగరవేయడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ, "26వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 26వ వార్డు బీజేపీ అభ్యర్థినిగా కొండపర్తి విజయ ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.

## నగర అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుంది

### మాజీ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, ఫిబ్రవరి 07(వాయిస్ టుడే): కరీంనగర్ అభివృద్ధి ఒక్క బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమని,నగర అభివృద్ధి కోసం బీజేపీ,కాంగ్రెస్ ఎలాంటి నిర్ణయాత్మక ఆలోచన చేయలేదని ఆయన విమర్శించారు. నగరపాలక సంస్థ 62 వ వార్డులో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కలకొండ జ్యోత్న ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగుల కమలాకర్ పాల్గొన్నారు.స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ దేనిని అన్నారు.స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన అని చెప్పుకునే బిజేపి ఎంపీ బండి సంజయ్.గతంలో బిజేపి ఉన్న డివిజన్ లలో ఎందుకు రోడ్లను వేసుకోలేదని ప్రశ్నించారు.రెండున్నర సంవత్సరాలలో రెండు రూపాయల బిల్ల కేంద్రం నుంచి తీసుకువచ్చిన జీవో చూపించినా ముల్లేమూట సర్దుకుని పోతా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కు సవాల్ విసిరారు. 2016 లో బిఆర్ ఎస్ పార్టీ వొత్తిడి మేరకు స్మార్ట్ సిటీ తీసుకువచ్చినం. 2016 నుండి 2019 వరకు నగర రోడ్లన్నీ అభివృద్ధి చేశామని తెలిపారు. సంజయ్ ఎంపీ గా గెలవాలంటే ముందే నగరాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేశామని. రెండున్నర సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కంప్లీట్ చేసిన ఘనత బిఆర్ ఎస్ పార్టీ దేనిని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఆర్వోఆర్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం 30 డివిజన్ కు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల డివిజన్ అభ్యర్థి నక్క పద్మ – కృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**ఎన్నికల కోసం బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం**

**వారి పోరు గెలుపుకై కాదు ఉనికి కోసమే**

**అల్గునూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి దుద్దిళ్ల ఘాటు విమర్శ**



కరీంనగర్, ఫిబ్రవరి 07(వాయిస్ టుడే): కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ డివిజన్లతోపాటు మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 40–45 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయని,దీంతో బీఆర్ఎస్, బీజేపీల ఓటమి ఖాయమని తేలిపోవడంతో ఆ పార్టీలు ఉనికి కోసం తండ్లాడుతున్నాయన్నారు. సైద్ధాంతిక వైరుధ్యాలు కలిగిన ఆ రెండు పార్టీలు ఎన్నికల కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందేనని,ఈ పార్టీలను నమ్ముకుంటే నష్టపోవడం తప్పదన్నారు.బీఆర్ఎస్,బీజేపీల వల్ల అభివృద్ధి సాధ్యం కాదని,గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారురు.కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలుచేస్తున్నదని మంత్రి చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కొత్తగా పేర్ల నమోదుకు అవకాశం కల్పించిందన్నారు.దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల కడుపులు నింపుతున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పావలా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు వడ్డీలేని రుణాలు అందజేసిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం విద్యావంతులైన యువతీయువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం పూర్తిగా వైఫల్యం చెందిందని శ్రీధర్ బాబు విమర్శించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఉన్నోడికి,లేనోడికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కులాలు,మతాల మధ్య వైషమ్యాలు సృష్టించడం బీజేపీకి పరిపాటిగా మారిందని,ఓట్ల కోసం ఆ పార్టీ పడే పన్నాగాలను ప్రజలు గమనించాలన్నారు.ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి,కంది అశోక్ రెడ్డి, చిందం కిష్టయ్య,దాసనాగేందర్, మారం కొమురయ్య,జాప రాఘవ రెడ్డి,జేవీ మల్లారెడ్డి,మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్,తొర్తి అరవింద్, సుధగోని లక్ష్మీనారాయణ, బత్తని శ్రీనివాస్ గౌడ్,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,బుధారపు శ్రీనివాస్, గసికంటి లక్ష్మారెడ్డి,పోలు రాము,రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, నాంపల్లి తిరుపతి,గొట్టె మధు, పొన్నాల సంపత్ పాల్గొన్నారు.

# ఓవైసీ ట్రిఫుల్ లాఖ్ రద్దువల్ల మేలు జరిగిందా,నష్టమా?

**ట్రిపుల్ తలాఖ్ రద్దును కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యతిరేకమా? అనుకూలమా?**

**ముస్లిం మహిళలంతా ఏకం కండి**

**ట్రిపుల్ తలాఖ్ ను రద్దును వ్యతిరేకిస్తున్న పార్టీలకు బుద్ది చెప్పండి**

**బీజేపీని గెలిపించండి...వరదలా కేంద్రం నుండి నిధులు తీసుకొస్తా**

**బండి సంజయ్ కుమార్**



కరీంనగర్, ఫిబ్రవరి 07(వాయిస్ టుడే): ట్రిపుల్ తలాఖ్ రద్దువల్ల ముస్లిం మహిళలకు మేలు జరిగిందా? లేదా? అనే విషయంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.ట్రిపుల్ తలాఖ్ రద్దుకు ఎంఐఎం అనుకూలమా?వ్యతిరేకమా? చెప్పే దమ్ముందా? అని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సైతం ట్రిపుల్ తలాఖ్ రద్దుకు అనుకూలమా? వ్యతిరేకమా? స్పష్టం చేయాలన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని బుట్టి రాజారాం కాలనీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నగరంలోని 25, 26, 27 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు కటకం లోకేశ్, డాక్టర్ పుల్లెల ప్రవీణ్, చాడ ఆనంద్ సతీమణి తంబాల నవ్యశ్రీలను గెలిపించాలని అభ్యర్ధించారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగులో బండి సంజయ్ మాట్లాడుతూ ఆదర్శనగర్ నుంచి కోర్టు చౌరస్తా వరకు స్మార్ట్ సిటీ నిధులతోనే మెయిన్ రోడ్డు నిర్మించినం.ఇటు తేజ స్కూల్ రోడ్డు వేసినం. సుభాష్ విగ్రహం నుంచి సుభాష్ నగర్ సీతారాంపూర్ బ్యాంక్ కాలనీలకు పలు రోడ్లను అందంగా తీర్చిదిద్దాం.రోడ్లతో పాటు పక్కన డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసి వర్షాకాలంలో నీళ్లు నిలువకుండా చూసాం. 26వ డివిజన్లో ఇంటర్నల్ రోడ్స్ చాలా వరకు కేంద్ర నిధులతోనే నిర్మించినం.ముఖ్యంగా సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలను కోటి రూపాయలతో మోడల్ స్కూల్ గా మార్చినం.మొత్తం డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా విద్యాబోధన చేస్తున్నారంటే స్మార్ట్ సిటీ నిధులను సాధ్యమైంది. పెద్ద పిల్లలు ఎక్కువగా ఇక్కడ చదువుతున్నారు వారికి లాప్టాప్ లు టాబ్లెట్ తో విద్య బోధనను అందిస్తున్నాం. టెన్త్ విద్యార్థులకు సైకిళ్లు ఇచ్చిన. పరీక్ష ఫీజు కట్టిన.25వ డివిజన్లో పెద్దగా అభివృద్ధే కన్పించడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ ఒక్కటే. ఓడిపోతాననే భయంతో కాంగ్రెస్ అభ్యర్థి ఆయన బంధువును దించాడు. పూటకో పార్టీ మారే వాళ్లు కావాలా? పార్టీని నమ్ముకుని పని చేస్తూ ప్రజలకు సేవ చేసే నాయకులు కావాలా? ఆలోచించండి.25వ డివిజన్ లో ముదిరాజ్ పెద్దమ్మ కమ్యూనిటీ హాల్ కు పైసలిచ్చిన. గుడి అభివృద్ధికి ఇంకా నిధులిస్తా. మంజునాథ ఆలయం అభివృద్ధి చేయిస్తా.మైసమ్మ టెంపుల్ కు కమ్యూనిటీ హాల్ ను నిర్మిస్తా. బేర సంఘానికి అన్ని విధాలా సాయం చేస్తా.రోడ్లు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు.26, 27 డివిజన్లలోనూ ఇంకా అక్కడక్కడ కొన్ని సమస్యలున్నాయి.బిజెపి మేయర్ గెలవగానే నెల రోజుల్లో ఆయా సమస్యల పరిష్కారానికి పనులు ప్రారంభిస్తాం. అంబేద్కర్ నగర్లోనూ సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ పనులను చేపడతాం.25, 26, 27 డివిజన్లలో పోటీ చేస్తున్న మా బీజేపీ అభ్యర్థులు కటకం లోకేష్, డాక్టర్ పుల్లెల పవన్,తంబాల నవ్యశ్రీ చాడ ఆనంద్ గుణవంతులు పుల్లెల వవన్ ప్రజా సంగ్రామ యాత్రలో నన్ను,నా ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్నారు.కటకం లోకేష్ 25 ఏళ్లుగా నాతో కలిసి నడుస్తున్నడు. లోకేష్ కు చిన్న షెట్టర్ ఉంటే నాతో తిరుగుతున్నారని తీసివేయించారు. అయినా భయపడలే.నాతో తిరుగుతూ బండి సంజయంటే లోకేష్,లోకేష్ అంటే బండి సంజయ్ అనేలా పార్టీ కోసం పనిచేస్తున్నడు. చాడా ఆనంద్ నిత్యం పేదల కోసమే పనిచేసే నాయకుడు. తన కుటుంబ సభ్యులను కూడా పట్టించుకోకుండా తన దగ్గరున్న పైసలను సైతం పేదలకే సాయం చేసిన నాయకుడు.అట్లాంటి వాళ్లను గెలిపించాలని అభ్యర్ధించేందుకే మీ వద్దకు వచ్చిన. బీజేపీని గెలిపించి మేయర్ పీఠం అప్పగిస్తే అభివృద్ధిలో మీ డివిజన్ల రూపురేఖలు మారుస్తా.పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే ఎన్నికలైన వెంటనే ఇంటి పన్ను, నల్లాపన్నుసహా అన్ని రకాల పన్నుల భారం మోపి ప్రజల నడ్డి విరుస్తారు.ఆలోచించి ఓటేయాలని కోరుతున్నామని అన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మిషన్ భగీరథ అధికారులు,ఎంపీడీవోలు,ఎంపీవోలతో కలెక్టర్ సమావేశం**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: రానున్న వేసవి కాలంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి,ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్‌లతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి రూపొందించాల్సిన యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంలో తాగునీటి సమస్యలు ఎదురైన గ్రామాలు,వాటికి తీసుకున్న పునరుద్ధరణ చర్యలు,జిల్లాకు అవసరమైన నీటి సామర్థ్యం,నీటి వనరుల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను మిషన్ భగీరథ ఈఈలు,జిల్లా పంచాయతీ అధికారి త్వరితగతిన అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు,ఎంపీవోలు ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు,రెండు పడక గదుల ఇళ్లు,వలస కార్మికులు నివసిస్తున్న కాలనీలు సహా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ,పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎంపీడీవోలు,ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీరు,పారిశుద్ధ్యం,వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,డిఆర్డివో మేన శ్రీను,ఎంపీడీవోలు,ఎంపీవోలు,మిషన్ భగీరథ డిఈలు,ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన ముదస్సిర్

**అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు**

హనుమకొండ, వాయిస్ టుడే: నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కృష్ణ కాలనీకి చెందిన పదవ తరగతి విద్యార్థి మహమ్మద్ ముదస్సిర్ రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచారు. తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులోని హయత్ నగర్ లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సోషల్ టాలెంట్ టెస్ట్ పోటీలో ముధసిర్ తృతీయ స్థానాన్ని సాధించాడు. అంతకుముందు ఈ నెల 2వ తేదీన వరంగల్ నగరంలోని చింతల్ బ్రిడ్జి సమీపంలో గల ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో ముదస్సిర్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. శనివారం రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ముదసిరుకు తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం ప్రతినిధులు రతంగపాణి రెడ్డి, వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్, పలువురు తృతీయ బహుమతిగా ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా మండల జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ముదస్సిర్ కు శిక్షణ ఇచ్చిన గైడ్, టీచర్లుగా వ్యవహరించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కృష్ణ కాలనీ సోషల్ స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ ముత్తోజు సదాలక్ష్మి,కె.రాజేష్ లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరఉపేందర్,ఉపాధ్యాయులు,బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి అభినందించారు.

# చట్టాలపై అవగాహనతోనే సురక్షిత సమాజం




కరీంనగర్ రూరల్,ఫిబ్రవరి 07(వాయిస్ టుడే): చట్టాల పట్ల అవగాహన లేని కారణంగా చాలా మంది నేరాల బాట పడుతున్నారని, విద్యార్థి దశ నుంచే న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సురక్షిత సమాజం ఏర్పాటవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పిలుపునిచ్చారు.కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణా మోడల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలతో 'న్యాయ విజ్ఞాన సదస్సు'ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూనే,పౌర బాధ్యతలను నెరవేర్చాలని వారు సూచించారు. న్యాయం కేవలం ధనవంతులకే కాదని పేదలకు కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందిస్తుందని వివరించారు. సదస్సులో పాల్గొన్న ప్యానల్ న్యాయవాదులు పలు అంశాలపై ప్రసంగించారు. మత్తు పదార్థాల సేవనం ఒక సామాజిక రుగ్మత అని న్యాయవాదులు పేర్కొన్నారు. గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సరదా కోసం మొదలయ్యే అలవాటు,చివరకు నేరాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని సెక్షన్ గురించి వివరిస్తూ, మత్తు పదార్థాల రవాణా చేసినా లేదా వినియోగించినా బెయిల్ రావడం కష్టమని, కఠిన కారాగార శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు అటువంటి అలవాట్లకు దూరంగా ఉంటూ,తమ స్నేహితులను కూడా చైతన్యపరచాలని కోరారు. ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో ఆన్‌లైన్ నేరాలు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు.సైబర్ నేరగాళ్లు రకరకాల ఆశలు చూపి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని,ఓటిపిలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు వ్యక్తిగత ఫోటోలను ఇంటర్నెట్‌లో పెట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఒకరిని కించపరుస్తూ పోస్ట్‌లు పెట్టినా,అసభ్యకర సందేశాలు పంపినా ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.సైబర్ వేధింపులకు గురైతే తక్షణమే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ర్యాంకుల కోసం, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని,ఇది వారి ఎదుగుదలకు ఆటంకమని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిడిని జయించడానికి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని వివరించారు.వైఫల్యం ఎదురైనప్పుడు పిరికిపంద చర్యలకు పాల్పడకుండా, సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు.



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

**మంత్రులు తుమ్మల,పొన్నం..**

**ప్రణవ్ నాయకత్వంలో హుజూరాబాద్ అభివృద్ధికి నిధులు ఇస్తాం..**

**అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి.**

**సెంటిమెంట్‌కు ఒకసారి మోసపోయారు, మరొక్కసారి మోసపోకండి గోసపడకండి**

**సీఎం రేవంత్ రెడ్డికి ఇష్టమైన వ్యక్తి ప్రణవ్.**

జమ్మికుంట ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే): ఈ నెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి పట్టం కట్టాలని జమ్మికుంట మున్సిపల్ ప్రజలను కోరారు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్. శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి బివన్ రెడ్డి,జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో డాల్ఫిన్ హోటల్ వద్ద చాయ్ తాగుతూ అందరినీ పలకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని అభ్యర్థులు బాగా కష్టపడి పనిచేయాలని,ఇంటి,ఇంటికి వెళ్లి ఓటర్లను కలవాలని సూచించారు. గతంలో ఈ ప్రాంతంలో ఎంపీగా పని చేసిన నాకు ఈ ప్రాంతంతో అనుభవం ఉందని,మరల ఈ ప్రాంతానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని పొన్నం తెలిపారు. హుజూరాబాద్ లో ప్రణవ్ నాయకత్వంలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ నుండి పోటీ చేసే అభ్యర్థులు, వార్డు ఇంచార్జీలు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొర్రూరు డిపోను తనిఖీ చేసిన ఈడి



తొర్రూరు, ఫిబ్రవరి 7 వాయిస్ టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమ్మక్క సారలమ్మ మహా జాతర ను విజయవంతం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నేడు స్థానిక తొర్రూర్ డిపోకు విచ్చేసిన జుణ సోలామాన్ రాజ్ గారు మాట్లాడుతూ మన డిపో నుండి సుమారు 100 బస్సు సర్వీస్ లు నడిపి ఏలాంటి బ్రేక్డౌన్స్ గాని యాక్సిడెంట్లు గాని లేకుండా డిపోకు అధిక EPK, qT KMPL ను తీసుకురావడానికి సహకరించిన డిఎం పద్మావతి గారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. గ్యారేజ్‌లో షెడ్యూల్ – III వెహికల్ ను పరిశీలించి గ్యారేజ్ సిబ్బంది కి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో MF విజయ్ కుమార్, STI రజిత రెడ్డి, వీజ గోపాల్ రెడ్డి, SDI, ADC లు మెకానిక్కులు,శ్రామికులు పాల్గొన్నారు.



## రోడ్డు కబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**అడిషనల్ మున్సిపల్‌కు మడికొండ వాసుల ఫిర్యాదు**

కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట మండలం 46వ డివిజన్ మడికొండ ఎస్సీ కాలనీ మహిళా కమ్యూనిటీ హాల్ ప్రక్కన ఉన్న రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి అభివృద్ధికి అడ్డుపడుతున్న కబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మడికొండ ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జాంబవ సంఘం అధ్యక్షుడు వస్కుల ఆనంద్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మరియు కమిటీ సభ్యులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రషీద్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ స్థలానికి సంబంధించిన అన్ని పత్రాలను పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు కాలనీవాసులు తెలిపారు. కబ్జాకు గురైన స్థలాన్ని తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధించిన అధికారులను సూచన చేశారని వారు తెలియజేశారు. ఫిర్యాదు చేసినవారిలో కుల సంఘ పెద్దలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## నిర్మల్ పుర పోరాటం ఓటు గెలిచేందుకు ఆరాటం




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 7 : నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివర దశకు చేరడంతో రాజకీయ సెగలు పడుతున్నాయి గెలుపు గుర్రం ఎక్కేందుకు ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సర్వశక్తులు కష్టపడుతున్నారు వార్డుల్లో కుల సమీకరణలు మహిళా ఓటర్లు ముగ్గు పై అభ్యర్థులు లెక్కలు వేస్తున్నారు స్థానిక సంస్థలు అభివృద్ధి హామీలే ప్రధాన అర్థాలుగా ప్రచారం సాగుతుంది ఓటర్ తీర్పు ఇలాప్రజలు ఎవరు పట్టం కడతారో తెలియదు.



## ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలి

**యువతి,యువకులతో కలిసి శ్రమదానంలో పాల్గొన్న కమిషనర్**

**ప్లాస్టిక్ రహిత నగరంగా వరంగల్ ను తీర్చిదిద్దాలి**

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్**

హన్మకొండ, వాయిస్ టుడే: ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ యువతి,యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో "మేరా యువ భారత్" కో-ఆర్డినేటర్ అన్వేష్,సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి,జీడబ్ల్యూఎంసీ అధికారులు,ఇతర శాఖల అధికారులు,పెద్ద సంఖ్యలో యువతి,యువకులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 7: సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.

యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## జర్నలిస్టులు అక్రిడేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లాలో 2026 -2028 సంవత్సరాలకు గాను జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులు జారీ దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు ఈనెల 9 నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని శనివారం పేర్కొన్నారు ప్రస్తుతం ఉన్న కార్ల గడువు ఈ నెల 28 తో ముగుస్తుందని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు నిబంధనల ప్రకారం నూతన కాలు జారీ చేస్తామని స్పష్టం చేశారు.

## నిర్మల్ పట్టణ పోరుకు పల్లె నాయకుల ప్రచారం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లాలోని మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం రూపొందుకుంటుంది అభ్యర్థుల గెలుపు కోసం పల్లెల నుండి సీనియర్ నేతలను కార్యకర్తలను ఉదయాన్నే పట్టణాలకు తరలిస్తున్నారు వార్డుల వారీగా తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు బంధుమిత్రులను కూడా ప్రచారంలో భాగస్వామ్యం చేస్తున్నారు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు మధ్య ఊరహోరి పోటీల నెలకొనడంతో ప్రచార పర్వం రసవత్తంగా మారింది.

# బీజేపీ అభ్యర్థులను గెలిపించండి : ఎన్నికల బాధ్యులు గడ్డం శ్రీనివాస్



రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలో స్థానిక విఎస్ గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సందర్భంగా ఎన్నికల బాధ్యులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ .బీఆర్ఎస్ పార్టీ రంగులు మార్చిన ఊసరవెల్లిలా మాటలు మారుస్తుందని,తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్రానికి కాపలా కుక్కగా ఉంటానని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ ముఖ్యమంత్రి గద్దెనెక్కి కాళేశ్వరం ప్రాజెక్టులో డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడ లేని కుంభకోణాలు చేసిన ఘనత కేసిఆర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీని స్వయంగా కేసీఆర్ కూతురు కవిత నే విమర్శిస్తుందని, రాష్ట్రంలో మోసం,దగా,కుంభకోణాలు,అధికార దుర్వినియోగాలు కేవలం బీఆర్ఎస్ పార్టీకే చెందుతావని, కేసిఆర్ తర్వాత ముఖ్యమంత్రి పదవిని ఎక్కేందుకు రేవంత్ రెడ్డి,అమలుకు నోచుకొని 6 గ్యారంటీలు,420 హామీలను మేనిఫెస్టిలో పెట్టి ప్రజలను మభ్య పెట్టారని,ముఖ్యమంత్రి హోదాలో ఉండి తెలంగాణలో లంకె బిందెలు ఉన్నాయని అనుకుంటే ఖాళీ కుండలు ఉన్నాయని ,తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి భంగం కలిగేలా మాట్లాడడం సబబు కాదని అన్నారు ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి నలువల తిరుపతి,కోశాధికారి దశరథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కుర్మా మల్లారెడ్డి, నాయకులు ధర్మపురి,మచ్చ నారాయణ,భాగ్యలక్ష్మి,ముత్యంరెడ్డి తిరుపతి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ మున్సిపాలిటీ 4వ వార్డులో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీహరిరావు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి ప్రచారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 7: నిర్మల్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 04వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండం శ్రీనివాస్ కు మద్దతుగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచాడి శ్రీహరిరావు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ..04వ వార్డు ప్రజల సమస్యలు నాకు తెలుసు.ఈ వార్డు అభివృద్ధికి నిజాయితీగా పనిచేసే అభ్యర్థి పెండం శ్రీనివాస్..ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించండని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఈటెల శ్రీనివాస్, గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రొతు రాజేందర్, భూమారెడ్డి, లింగారెడ్డి, విలాస్ , కొట్టే శేఖర్, సాయన్న, కాంగ్రెస్ నాయకు పాల్గొన్నారు.



## బిఎస్పి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం

**అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 7: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సెక్సాయిపేట వార్డు నెంబర్ (7 )లో బీఎస్పీ ప్రచారం గడపగడపకు చేయడం జరిగింది,ఈ సందర్భంగా అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ బీఎస్పీ అభ్యర్థుల గెలుపుకు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారని,ప్రశ్నించే గొంతులను గెలిపించుకోవాలని కోరుతున్నారని అన్నారు,యువతకు ఈ సారి తమ పార్టీ తరఫున ప్రాతినిధ్యం ఇచ్చామని,నేటికి పట్టణంలో తాగునీరు సమస్య ఇంకా ఉన్నదని,డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, గత పాలకుల నిర్లక్ష్యంతో రోడ్లమీద మురికి నీరు చాలా చోట్ల ప్రవహిస్తుందని దీని వల్ల ప్రజల ప్రాణాంతక వ్యాధులతో బాధపడ్డారని నేటికీ సమస్య ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రజల సమస్యల పరిష్కారానికి బిఎస్పి మున్సిపల్ పుర పోరులో దిగిందని ప్రజల ఆశిస్సులతో మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానంలో గెలుస్తామని అన్నారు,నేటికీ రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉన్నదని దీనికి కారణం గత పాలకుల నిర్లక్ష్యం అని విమర్శించారు.ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు రాని అధికార పార్టీ నేతలు నేడు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి రావడం చూసి ప్రజలు గమనిస్తూన్నారని అన్నారు. బీఎస్పీ ( 7 ) వార్డు అభ్యర్థిని రజియా సుల్తానా బేగం గారు మున్సిపల్ లో పోటీ చేస్తున్నారని వీరిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు,మరియు పట్టణంలో(11) స్థానాల్లో బిఎస్పీ పోటీ చేస్తున్నదని వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ విజ్ఞప్తి చేశారు,నిర్మల్ మున్సిపల్ లో సరైన ప్లాన్ లేక ప్రణాళిక లేక ఎంతో మంది ప్రజలు ఇబ్బంది నేటికీ పడుతున్నారని గుర్తు చేశారు,సమస్యల పరిష్కారానికి బీఎస్పీ ప్రజల కొరకు ప్రజల పక్షాన నిడుస్తున్నదని బిఎస్పి అభ్యర్థులు గెలిపించాలని కోరారు,ఈ మీడియా సమావేశంలో బీఎస్పీ నిర్మల్ జిల్లా మహిళా ఇన్చార్జి ఎస్కే లక్ష్మి,బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు కుక్కరకారి రాజేష్ , నియోజకవర్గ ఇన్చార్జి జోసఫ్ గంగారం,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సంజయ్, షేక్ ముజాహిద్ యూత్ అధ్యక్షులు, షేక్ అహ్మద్ ఖలీల్ సలీం, షేక్ సాయబ్ పేట్,మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## పమ్మి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా గర్భిణీలకు శ్రీమంతం వేడుకలు



ముదిగొండ మండలం,ఫిబ్రవరి 07 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని పమ్మి గ్రామ పంచాయతీ పరిధిలోని 2వ నంబర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం (సీమంతం) కార్యక్రమం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పమ్మి గ్రామ సర్పంచ్ వద్దే మాధవరావు ముఖ్య అతిథిగా హాజరై, గర్భిణీలకు మంగళహారతులు ఇచ్చి, పండ్లు, గాజులు మరియు పూలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వద్దే మాధవరావు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు మానసిక ప్రశాంతతతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ వేడుకలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధిక,పాఠశాల ఉపాధ్యాయులు షర్మిల, నాగలక్ష్మి, రమణారెడ్డి, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, సునీత, ఇతర గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు గర్భిణీలకు ఆరోగ్య జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.



## ఏరియాలోని జీఎం కార్యాలయాన్ని సందర్శించిన నాగ శేఖర్, లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 7 : శనివారం కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల పర్సనల్ డిపార్ట్మెంట్ కు నూతనంగా అదనపు బాధ్యతలు స్వీకరించిన నాగ శేఖర్, లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కొత్తగూడెం ఏరియా సందర్శించారు. ఈ సందర్భంగా వారిని పర్సనల్ డిపార్ట్మెంట్ ఏజీఎం జివి మోహన్ రావు గారు శాలువాతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎల్ఈఓ మాట్లాడుతూ కొత్తగూడెం సత్తుపల్లి ఏరియాలకు నూతనంగా వారు ఎల్వియుగా బాధ్యతలు స్వీకరించారని అందులో భాగంగా ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్మెంట్ సందర్శించడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఎజిఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు కొత్తగూడెం సత్తుపల్లి ఏరియాలోని వివిధ మైన్స్ డిపార్ట్మెంట్ వివరాలను పర్మనెంట్ ఉద్యోగుల కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం తో పాటు ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు డివైపిఎం జి. హరీష్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతిన్ హుస్సేన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

## యువత మాదక ద్రవ్యాలను దూరంగా ఉండాలి: సిఐ శివ ప్రసాద్

కృష్ణా జిల్లా:గన్నవరం: శనివారం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా గన్నవరం పోలీస్ స్టేషన్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు విద్యార్థినీ విద్యార్థులతో డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు డ్రగ్స్ వాడకం జీవితాలు నరకం అంటూ నినాదాలు ఇస్తూ ర్యాలీగా వెళ్లి గాంధీ బొమ్మ సెంటర్ దగ్గర మానవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాల వినియోగం గురించి స్థానిక ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ బీవీ శివప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి అనీల వివరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లి ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. ప్రసాద్ డాన్స్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకం వల్ల విద్యార్థులు ఎలా నష్టపోతున్నారో తెలియజేసే నాటికను



ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం, స్రవంతి హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సాంఘిక సంక్షేమ హాస్టల్ గన్నవరం విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి కన్వీనర్ క్రా వరప్రసాద్ అధ్యక్షుడు వీసం ప్రసాద రావు కార్యదర్శి వి.వి. కృష్ణమోహన్ గౌరవ సలహాదారు గన్నే వెంకటరావు సభ్యులు కనగాల వెంకటేశ్వరరావు, డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వర రావు రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షుడు జివి రవిబాబు కార్యదర్శి నాగరాజు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ మువ్వల ప్రకాష్ స్రవంతి హై స్కూల్ ఉపాధ్యాయులు గోనె నరసింహారావు బాపట్ల రవికుమార్ మరియు ఎస్ ఎన్ రావు, కిషోర్ కుమార్ పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ విద్యార్థినీ విద్యార్థులందరికీ బిస్కెట్ ప్యాకెట్స్ వితరణ చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ స్వీప్ ఖాయం

**– ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ ధీమా**

**– టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన సావంత్**



సంగారెడ్డి ( వాయిస్ టుడే ప్రతినిధి ): ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను క్లీన్‌స్వీప్ చేయడం ఖాయమని ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార సరళి, అమలవుతున్న ఎన్నికల వ్యూహాలు, పార్టీ బలాబలాలపై డీసీసీ అధ్యక్షురాలు నిర్మలరెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో సచిన్ సావంత్ శనివారం సంగారెడ్డిలోని జగ్గారెడ్డి ఇంటిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని, రాష్ట్రమంతటా కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అంతులేని అవినీతి కారణంగా తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా పేదలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. బీజేపీ అభివృద్ధి కంటే హిందూ--ముస్లిం మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందుతోందని ఆరోపించారు. పఠాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్‌లో బీజేపీ నాయకులు జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం దురదృష్టకరమని అన్నారు. శివాజీ మహారాజ్ చరిత్రను ప్రపంచానికి తెలియజేసింది మహాత్మా జ్యోతి రావు పూలేనని గుర్తు చేశారు. శివాజీ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ, శివాజీ చరిత్రను వెలికి తీసిన జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం వారి ద్వంద్వ వైఖరిని చూపుతోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా బీజేపీ కులాలు, మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందుతోందని, రాముడు పేరుతో రాజకీయాలు చేస్తున్న నేతలు రాముడి స్ఫూర్తిని మాత్రం విస్మరిస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా పార్టీ పేరు మార్చుకున్నా ఆ పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిందని, తెలంగాణలో ప్రజలు అంబాసిడర్ గుర్తును పూర్తిగా పక్కన పెట్టేశారని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈనెల 11న పబ్లిక్ హాలిడే

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్--జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు ఈ పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, సంబంధిత మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల్లో (ఫర్ములు) పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. అలాగే, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య కోరారు.

## ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

**నందికొండను ఓటింగ్ శాతంలో అగ్రస్థానంలో నిలపాలని కమిషనర్ విజ్ఞప్తి**

**ఓటు వేయడానికి ఆధార్ లేదా ఓటర్ ఐడీ ఒరిజినల్ కార్డులు తప్పనిసరి**



నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి రాబోయే ఎన్నికల్లో నందికొండ మున్సిపాలిటీలో ఓటింగ్ శాతంలో అగ్రస్థానంలో నిలపాలని మున్సిపల్ కమిషనర్ ఏ.అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల సన్నద్ధతపై కీలక ప్రకటన చేశారు,ఓటర్లు ఎవరూ కూడా డబ్బు,మద్యం లేదా ఇతర ప్రలోభాలకు గురికావద్దనరు,మీ మనస్సాక్షి ప్రకారం స్వచ్ఛందంగా ఓటు వేయాలని కోరారు, పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు లేదా ఓటర్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని స్పష్టం చేశారు,నందికొండ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకొని మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు,మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత అనువైన ప్రదేశాల్లో 8 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశాం ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహించబడుతుంది అనంతరం 13వ తేదీన మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ లో ఓట్ల లెక్కింపు చేపడతాము అని కమిషనర్ వివరించారు. ప్రచార పర్వం ఊపందుకున్న తరుణంలో అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు.



## ఘర్ ఘర్ కార్ - హర్ ఘర్ కార్

**వార్డులు 6,7,8 ల్లో ఇంటింటికి ప్రచారంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**నిర్మల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 7: నిర్మల్ పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శనివారం సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వార్డులు 6,7,8 లో గడపగడపకి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ సైనికులుగా వార్డు, పట్టణ ప్రజలకు సేవ చేయడానికి వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. జనం నుంచి అందుతున్న విశేష స్పందనతో తెలుస్తుంది నిర్మల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా రెపరేపలాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి అయ్యన్న గారి రాజేందర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు పోతా.. నన్ను ఆశీర్వదించి గెలిపించండి

**కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి**

**13వ వార్డు నర్సాపూర్ మున్సిపల్**

**బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చిష్. యాదవ్**

నర్సాపూర్ (వాయిస్ టుడే): ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు పోతానని 11 వ తారీకు జరగనున్న ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 13వ వార్డు ప్రజలకు సూచించారు శనివారం నాడు నర్సాపూర్ మున్సిపల్ 13వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చిష్ యాదవ్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్యే అంజిరెడ్డి సహకారంతో నిధులు తెచ్చి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు ప్రజలు అవకాశాన్ని కల్పించి 11 తారీఖు జరగబోయే ఎన్నికల్లోకమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నందికొండలో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

## 12 వార్డులో అభ్యర్థులలో ఇంటింట ప్రచారం



నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 (వాయిస్ టుడే ప్రతినిధి): నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తు ఈ ఎన్నికల్లో 12 వార్డుల్లోనూ అభ్యర్థులు తమ ప్రచారాన్ని అత్యంత వైభవంగా కొనసాగిస్తున్నారు,అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అంటూ ప్రచారాన్ని హోరెత్తించారు అయితే శనివారం నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు, అభ్యర్థులు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ గడప గడపకూ ప్రచారం చేస్తూ ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది,1వ వార్డు అభ్యర్థి యాడికి నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళా గర్జన కనిపిస్తోంది,మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆమె ప్రచారం సాగిస్తున్నారు,2వ వార్డు అభ్యర్థి నటువ నరేందర్ యువతను ఉత్సాహపరుస్తూ వార్డులో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు,3వ వార్డు అభ్యర్థి గొడవర్తి రాజా ప్రసాద్ సీనియర్ నాయకులు తన అనుభవంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రచారంలో ముందుకు వెళు_న్నారు,4వ వార్డు అభ్యర్థి మంద గౌతమి ప్రచారంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు, 5వ వార్డు అభ్యర్థి పామర్థి బాబురావు తన అనుభవంతో ఓటర్లను ఆకర్షించేలా ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు,6వ వార్డు అభ్యర్థి ఆంగోతు చందులాల్ గిరిజన,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన గళాన్ని వినిపిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. 7వ వార్డు అభ్యర్థి మైలపల్లి జానకి ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ గ్యారంటీలను వివరిస్తూ ప్రజా మద్దతు కూడగడుతున్నారు,8వ వార్డు అభ్యర్థి దేవుళ్ళ శివపార్వతి భక్తిశ్రద్ధలతో,సేవా దృక్పథంతో వార్డు ప్రజల ఆశీస్సులు కోరుతూ పాదయాత్ర చేస్తున్నారు,9వ వార్డు అభ్యర్థి ఇర్ల రామకృష్ణ సీనియర్ నాయకులు తన అనుభవంతో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తూ,వార్డులోని సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని చెబుతున్నారు, 10వ వార్డు అభ్యర్థి వి. వెనిష విద్యావంతురాలిగా వార్డు అభివృద్ధికి కొత్త విజన్‌తో ముందుకు సాగుతూ ఓటర్ల మనసు గెలుచుకుంటున్నారు, 11వ వార్డు అభ్యర్థి పగడాల నాగరాజు కార్యకర్తలతో కలిసి వార్డును చుట్టేస్తూ,కాంగ్రెస్ జెండాను రెపరెపలాడిస్తున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా తన అనుభవాన్ని వార్డు ప్రజలకు వివరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక ప్రచారంతో దూసుకుపోతున్నాను. 12వ వార్డు అభ్యర్థి మానస స్వర్ణ వార్డు చివర వరకు పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటానని భరోసా ఇస్తున్నారు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో ప్రజా నీరాజనం ప్రతి వార్డులోనూ అభ్యర్థులకు మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలుకుతున్నారు,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఓటర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,12 వార్డుల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని,నందికొండ మున్సిపాలిటీలో హస్తం ప్రభంజనం సృష్టించబోతోందని పార్టీ సీనియర్ నాయకులు,ధిమా వ్యక్తం చేస్తున్నారు.



## రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి

**నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు చేయాలి**

**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 7 : రైల్వే స్టేషన్ వద్ద సీఐటీయూ నిరసన. దేశ వ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మానిటిజేషన్ పైప్ లైన్ పేరుతో ఉద్యోగస్తులను, కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను ప్రైవేటు రంగాలకు అప్పజెప్పి ప్రయత్నం చేస్తున్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఒక తాటి మీదిగా వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలకు ప్రతి కార్మికుడు క్షుణ్ణంగా తెలుసుకొని కార్మికులకు నష్టదాయకంగా ఉన్న కోడ్ లను రద్దు చేయాలని అన్నారి. ఉద్యోగ భద్రత కోసం, జీతాల పెంపుదల కోసం, ఈఎస్ఐ, కనీస సౌకర్యాల అమలు కోసం, చేస్తున్న కార్మిక వర్గ పోరాటాలన్నీ నిర్వీర్యం చేస్తూ కార్మికులను బానిసలుగా చేసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . దేశవ్యాప్తంగా నేడు రైల్వేస్టేషన్ల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం జరుగుతున్న సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ, సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, సిఐటియు నాయకులు విజయ్, దుర్గమ్మ, రామ్ కోటి, మంగీలాల్, సాయి ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పర్వానాజ్ షాకిర్‌ను ఇంటి ఇంటి ప్రచారం

రాయికల్ ( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహమ్మద్ పర్వనాజ్ ఇంటింటి ప్రచారం చేశారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల,పెన్షన్ లు ఉచిత బస్సు పథకం, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, కరెంటు సబ్సిడీ తదితర పథకాల గురించి గడపగడపకు వివరించి ఓటును అభ్యర్థించారు వారి వెంటా బొమ్మకంటి నవీన్,దాసరి గంగాధర్,కాటి పల్లి రాం రెడ్డి మహిళ నాయకులు ఉన్నారు.



## కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

నర్సాపూర్ (వాయిస్ టుడే) : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు శనివారం నాడు నర్సాపూర్ పట్టణంలో ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలైన వర్గాలకు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిందని ఆమె తెలిపారు నర్సాపూర్ మున్సిపల్ లో 11 తారీఖు జరగబోయే ఎన్నికల్లో నర్సాపూర్ మున్సిపల్ ప్రజలుఅన్ని వార్డుల లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ లేనిపోని కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆమె తెలిపారు కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు అధికారంలోకి వచ్చి ఏ ఒక్క ఆమె నెరవేర్చలేదని ఆమె తెలిపారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హయాంలో వృద్ధులకు 200 పింఛన్ నుండి 2000 రూపాయల పింఛను చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కే దక్కుతుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కు పట్టం కట్టేలా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ఓటర్ మహా శ్రేణులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో గెలుపు దిశగా దూసుకుపోతున్న వరయోగుల మురళీధర్ స్వామి

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక 20వ వార్డు బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వరయోగుల మురళీధర్ స్వామి పోటీచేస్తున్నారు.ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మురళీధర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతొ బీజేపీ కౌన్సిలర్ 20వార్డు అభ్యర్థిగా వార్డులో పోటీచేస్తున్నానన్నారు. స్థానికుడిగా ఉండడం వార్డులో ప్రతి ఒక్కరితో అన్ని వర్గాలతో పరిచయం ఉండడం వార్డు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని ప్రధాన సమస్య వార్డులో త్రాగు నీటి సమస్య ప్రతి కాలనిలలో వాటర్ ట్యాంక్ నిర్మించి బోర్ వేయిస్తామన్నారు. మురికి కాలువలు నిర్మించడం స్ట్రీట్ లైట్లు, ప్రతి అర్హులైన వారికి ఇండ్లు ఇంటి స్థలాలు ఇప్పిస్తామన్నారు. వార్డు ప్రతి సమస్యలపై చర్యలు తీసుకోవడంతొ పాటు వార్డులో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. వార్డులో ఉన్న బురుజును అభివృద్ధి చేస్తానన్నారు.బిఆర్ఎస్ హయాంలో హుస్నాబాద్ పట్టణం ఏలాంటి అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ పాలనలో కూడా రెండేళ్ల కాలంలో హుస్నాబాద్ లో ఏలాంటి అభివృద్ధి ఏమి జరగలేదన్నారు.శనివారం రోజున రోజున 20వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ పార్టీ తరఫున వార్డు అభ్యర్థిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.కేంద్రమంత్రి బండి సంజయ్ ద్వారా ప్రత్యేకంగా నిధులు తెచ్చి వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాది ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ

## - ఇటువంటి పరిస్థితులు ఎదురవుతాయని ఊహించలేదు



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతు ఏ పార్టీ లోనైన పార్టీ కోసం పనిచేసిన వారికి అవకాశం లభిస్తుంది అని రాయికల్ లో మాత్రం అందుకు విరుద్ధంగా గత పదేళ్లుగా కాంగ్రెస్ జెండా విడువకుండా ఆనాటి కష్టకాల పరిస్థితిల్లో కూడ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కేవలం జగిత్యాల, రాయికల్ లో మాత్రమే అన్ని స్థానాల్లో పోటీ చేసామని , జగిత్యాల ఎమ్మెల్యే స్పీకర్ కు బి ఆర్ఎస్ పార్టీలోకొనసాగుతున్నట్లు, అఫిడవిట్ దాఖలు చేశారనీ .ఆయనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో జగిత్యాలలో 50 స్థానాలకు 30 స్థానాలు ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రతిపాదించారట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు 20 మంది అభ్యర్థులకే కాంగ్రెస్ బిపామ్‌లు కాంగ్రెస్ కార్యకర్తలకు రాగ రాయికల్ 12 స్థానాలకు ఏడు స్థానాలు కాంగ్రెస్ కు సంబందం లేని వ్యక్తులకు బీ ఫామ్ లు రాగ అందులో ఏడుగురు బీ ఆర్ ఎస్ పార్టీ వాళ్లే ఐదుగురు మాత్రమే కాంగ్రెస్ పార్టీ జెండ మోసిన వాళ్ళు అని అభివృద్ధి అనేది రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కు చట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా తన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం వారి బాధ్యత బోర్నపల్లి వంతెన గురించి ఎమ్మెల్యే మాట్లాడితే ఆశ్చర్యం కలుగుతుంది..

2019 లో శాసన మండలిలో ఏకైక సభ్యుడిగా బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించి ఒంటరి పోరాటం చేసిన. నేను అభివృద్ధి చేయలేదా ఎలా అంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని దశాబ్ద కాలం పోరాటం చేసిన కార్యకర్తలు కౌన్సిలర్ టిక్కెట్లు ఆశిస్తే తినే కాడి పళ్ళెం ఎత్తుకెళ్లారు.అని వాళ్ళు ఏం తప్పు చేశారు వారికి ఎందుకీ ఈ శిక్ష అని కేవలం జీవన్ రెడ్డి సహచరులుగా ఉండడం తప్పా అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు నిధుల మంజూరులో భాగంగా రాయికల్ కు మంజూరు చేసిన రూ. 15 కోట్లు, ఆనాటి టీ యు ఎఫ్ డీ సీ నిధులు కాకుండా రాయికల్ కు అదనంగా తీసుకువచ్చిన నిధులు ఏవో చెప్పాలి..విధానపరమైన నిర్ణయాలతో ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారు.కేసీఆర్ ప్రతి జిల్లా లో మెడికల్ కాలేజీ మంజూరు చేశారు..బోర్నపల్లి . జగన్నాథ్ పూర్ వంతెన కు నిధులు కేటాయించి మంజూరు చేశామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎ సి డి నిధులకు తోడు ప్రత్యేకంగా తాగునీటికి ఇబ్బందులు తలెత్త కూడదని బావితవ్విస్తే అదే బావి నేడు రాయికల్ సగం ఊరికి నీరు అందిస్తుంది అని ఉమ్మడి రాష్ట్రంలో రాయికల్ లో రత్నాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సీ పీడబ్ల్యూ ఏర్పాటు చేసిన రాయికల్ లో భవిష్యత్ లో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా సీ ఏం రేవంత్ రెడ్డికి విన్నవించి రూ 5 కోట్లు మంజూరు చేయించడం జరిగింది అని ఎమ్మెల్యే ఏం చేశారో నాకు తెలియదు.. గత పాలక మండలి ఏం చేసిందో.నియోజక పునర్విభజనకు ముందు రోడ్డు విస్తరణ, డ్రైనేజీ ల నిర్మాణాలు చేపట్టిన.ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మాదిగ కుంటను రూ. 6 కోట్లతో ట్యాంక్ బండ్ లా తీర్చిదిద్దాలని.. నిలిచిపోయిన ఫైర్ స్టేషన్ పునరుద్ధరించాలని మంత్రుల దృష్టికి తీసుకుపోయామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్లో కట్టే లా అడ్డుపడుతున్నారు.

నీ సంసారం నువ్వు చేసుకోక నా కాంగ్రెస్ పార్టీ లో ఎందుకు చిచ్చు పెడుతున్నావని ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు అవమానాలు భరించలేక పోటీ చేయకుండ పోటీ నుండి తప్పుకున్నారని మాది ఒరిజినల్ కాంగ్రెస్.. మేము చేసిన తప్పు ఏంది అని పదేళ్లు కాంగ్రెస్ జెండ మోసి, నాటి టీ ఆర్ ఎస్ నియంతృత్వం, నిర్బంధలకు బలి. అయ్యారని కేసులు ఎదుర్కొంటున్నారని ప్రజలు మార్పు కోరడంతో కాంగ్రెస్ అధికారంలో కి రాగ గత ఐదేళ్లుగా మున్సిపల్ అవినీతికి, అవకతవకలకు కేంద్రంగా కొనసాగిన రాయికల్ లో ప్రజలు మార్పు కోరుతున్నారు అని గ్రీన్ జోన్ ఇండస్ట్రియల్ జోన్ ల పేరిట ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదు అని మా హక్కులను గద్దలా తన్నుక పోయారని ప్రభుత్వ దవాఖానా భూమి కబ్జా గురి అవుతుంటే ఏనాడైనా మాట్లాడలేదని వలసవాదులు. అవకాశ వాదులను ఓటు హక్కు తో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.పదవి ఉన్నా లేకున్నా.. నాకు బాధ్యత ఉంది..అభివృద్ధి అనేది రాజ్యాంగం ఇచ్చిన పౌర హక్కుతో రాయికల్ లో మౌలిక వసతుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తూ ఆదర్శ మండలం గా తీర్చి దిద్దుతా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉంది. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త గా రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా పార్టీకి అండగా నిల్చిన కార్యకర్తలకు అండగా నిలుస్తూ నా బాధ్యత నిర్వర్తిస్తున్న అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.



# హుస్నాబాద్ మున్సిపల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుదాం

- తెలంగాణ ప్రజల పక్షపాతి కెసిఆర్‌కు మరకలు అంటించే కుట్రలు సాగనివ్వం

- మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పనిచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- హుస్నాబాద్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 8 : హుస్నాబాద్ పట్టణ ప్రజల సహకారంతో మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని 3,4,5,16 వార్డుల్లో స్థానిక అభ్యర్థులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి ప్రజలకు సాగు, తాగునీళ్లు ఇచ్చి పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా అభివృద్ధిని పరుగులెత్తించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన కేసీఆర్ కు మరకలు అంటించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తోపాటు ఇతర నాయకులపై కమిషన్లు, కేసులు నోటీసులు అంటూ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. కమిషన్లు, విచారణలు ఇప్పటివరకు ఏమి తేల్చాయో చెప్పాలన్నారు. హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తన అవసరానికి తగ్గట్లు ప్రవర్తిస్తాడని అన్నారు. ఓట్లకు ముందు అందరిని దగ్గరికి తీసుకొని పైపై ప్రేమను నటిస్తూ ఓట్లు అయిపోయాక ఇటువైపు చూడకుండా హైదరాబాదులోనే మకాం వేస్తాడు అన్నారు. ఉచిత బస్సు, రేషన్ కార్డులు ఇచ్చి అన్నీ చేశామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, స్కూటీలు, ఆసరా పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ దేనని విమర్శించారు. హుస్నాబాద్ లో ఓడిపోతామనే భయంతోనే మంత్రి పొన్నం బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ గా చేసిన వారిని పార్టీలోకి తీసుకొని బీఆర్ఎస్ అభ్యర్థులను భయపెడుతూ ప్రలోభాలకు గురి చేసే కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతులు కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయంతోనే హుస్నాబాద్ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ ప్రజలు మాయ మాటలు, గారడీ చేష్టలను నమ్మి మోసపోవద్దని కోరారు. పట్టణంలోని 20 వార్డుల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



# జగిత్యాల జిల్లా కోరుట్ల మరియు మెటుపల్లి పట్టణాలలో ఎన్నికల ప్రచారం

## రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 7: రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానంలో గెలిచి క్లీన్ స్వీప్ చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మరియు మెట్పల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల పాలనలో సంపూర్ణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్నాయని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. మున్సిపాలిటీలను మునిసిపల్ కార్పొరేషన్ లలో 2 సంవత్సరాలలో అనేక మౌలిక సదుపాయాల ఏర్పాటు చేశామని రానున్న 3 సంవత్సరాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టణీకరణ జరుగుతున్న నేపథ్యంలో వేలాది కోట్ల రూపాయలతో విద్య, వైద్యం, డ్రైనేజీలు, రోడ్లు లాంటి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో అనేక పట్టణాలకు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వడమే కాకుండా 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.

బీసీలకు న్యాయం చేసే విధంగా కులగణన చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని రెబల్స్ వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాలలో నిధులు ఇచ్చే విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. 2014లో పాసైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ బిల్లులోని ఉన్న హామీలను కూడా ఇప్పటికి నెరవేర్చలేదన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య,పోటీ చేస్తున్న అభ్యర్థులు మాన్కాల ప్రశాంత,గాజా రాజారెడ్డి,జెట్టి లింగం,26 వార్డ్ ల కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కంగ్రాట్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# యావత్ తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న దేశంలో మొదటి కులగణన చేసిన ఏకైక ప్రభుత్వం మాది**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తొకలిసి శనివారం రోజున కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రులు మాట్లాడుతూ.. మీరు గత రెండు సంవత్సరాలుగా ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసాధ్యమైన అంశాలు అనేక సమస్యలకు వీరోచితంగా గుండె ధైర్యంతో పరిష్కారం చేశారన్నారు.దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న దేశంలో మొదటి కుల గణన చేసిన ఏకైక ప్రభుత్వమని,రాహుల్ గాంధీ కళలకు అనుగుణంగా బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేయాలని కుల గణన చేయడం జరిగిందన్నారు.సుదీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మాదిగ ఉప కులాల వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 9800 కోట్లు ఖర్చు చేసిందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా ధనికులతో సమానంగా పేదలు సైతం తినాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,నీళ్ళు నిధులు నియామకాలు కోసం తెలంగాణ ఉద్యమం జరిగింది.. రెండు సంవత్సరాల్లో 75 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.ధాన్యం పండించడంలో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉందని,పంజాబ్ ను అధిగమించి పంటల మొదటి స్థానంలో ఉంది.. ప్రతి గింజా ప్రభుత్వం కొంటుదన్నారు. సన్న వడ్లు కి 500 బోనస్ ఇస్తున్నామని,రైతు భరోసా ఇచ్చాం.. రైతు రుణమాఫీ 21 వేల కోట్లు చేశామన్నారు.22 వేల కోట్లతో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని,చేనేత కార్మికుల రుణమాఫీ చేశామన్నారు.కంటోన్మెంట్ లో బుద్ధి చెప్తారని అన్నారు. ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను గెలిపించారన్నారు. జూబ్లీహిల్స్ లో మీ పని ఐపోయింది అన్నారు.. 25 వేల మెజారిటీ తో కాంగ్రెస్ ను గెలిపించారని,సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారన్నారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా మిమ్మల్ని నమ్మరు.. 100 శాతం కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని,మీ కాలంలో చేసిన పాపలు తప్ప రెండు సంవత్సరాల్లో పేదలకు అన్నం పెట్టాం.. ఉచిత విద్యుత్ ఇచ్చామని, వ్యవసాయ సబ్సిడి అందిస్తున్నామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని, మీరు చేసిన నిర్వాకంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారన్నారు.



# నందికొండ 11వ వార్డులో జోరుగా బి.ఆర్.ఎస్ ప్రచారం

## గడపగడపకు ఎన్నికల ప్రచారం మాజీ కౌన్సిలర్ రమేష్ జి

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి,మాజీ కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. శనివారం వార్డులోని ప్రధాన వీధులో పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు శనివారం వార్డులోని గడపగడపకు తిరిగి జోరుగా ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా రమేష్ జి మాట్లాడుతూ,గత ఐదేళ్లలో వార్డులో జరిగిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు,వీధి దీపాల ఏర్పాటు,సిసి రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనలో తాను ముందున్నానని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతోనే విజయం సాధ్యం

## - డ్రోన్ ఫెస్ట్‌లో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు



కృష్ణా జిల్లా:గన్నవరం: పాఠశాల దశలో విద్యార్థులు కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, అలసత్వంగా సమయాన్ని వృథా చేస్తే జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి వస్తుందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థులకు హితవు పలికారు. విజయవాడ గురునానక్ కాలనీ డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన డ్రోన్ ఫెస్ట్ విద్యార్థులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన డ్రోన్లు, 3డీ ప్రింటర్‌తో రూపొందించిన బొమ్మలు, ఏఐ ఆధారిత రోబోట్లు తదితర ప్రాజెక్టులను స్కూల్ కరస్పాండెంట్ సూరపనేని నాగేశ్వరరావు, ఐలా మాజీ ప్రెసిడెంట్ సుంకర దుర్గప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయా ప్రాజెక్టుల పనితీరును విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్ 44 సంవత్సరాలుగా చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ కొనసాగడం సామాన్య విషయం కాదన్నారు. డ్రోన్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. భారతదేశంలో విప్రో, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్ లాంటి ఆవిష్కరణల ఆధారిత కంపెనీలు మరింతగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యభట్ట తరహాలో పరిశోధనలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, 150 కోట్ల జనాభా ఉన్న దేశంలో స్టార్టప్‌లు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. గమ్యం లేని ప్రయాణం ఎప్పటికీ విజయాన్ని అందించదని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తెలుగులో కూడా రాణించాలని, మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఇంగ్లీష్ అవసరం ఉన్నప్పటికీ మన భాష, సంస్కృతిని మర్చిపోవద్దని హితవు పలికారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ సూరపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ... తమ ఆహ్వానం మేరకు డ్రోన్ ఫెస్ట్‌కు విచ్చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

Printed by Published by : Kotha Laxman on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, Editor: Kotha Laxman.